


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక :22 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : శ్రీకాకుళం బుధవారం 4 ఫిబ్రవరి 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 22 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : SRIKAKULAM WED 4 FEBRUARY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, Chittor, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

## ఇంకా ఎన్నాళ్లీ బఫర్ జోన్లు?
## కేంద్రాన్ని నిలదీసిన అసదుద్దీన్ ఒవైసీ



- చైనా సరిహద్దు అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఒవైసీ
- 2020కి ముందున్న పెట్రోలింగ్ హక్కులు ఇప్పుడున్నాయా అని నిలదీత
- బఫర్ జోన్లు, చైనా మౌలిక వసతుల నిర్మాణంపై ఆందోళన
- చైనా విషయంలో ప్రభుత్వం భయపడుతోందని ఘాటు విమర్శ
- పార్లమెంటులో చర్చకు అవకాశం ఇవ్వడం లేదని ఆరోపణ

- మిగతా 2లో...

## మణిపూర్ నూతన ముఖ్యమంత్రిగా మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు ఖేమ్‌చంద్ సింగ్



- ఢిల్లీలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో కీలక నిర్ణయం
- గతేడాది బీరేన్ సింగ్ రాజీనామాతో రాష్ట్రపతి పాలన విధింపు
- ఫిబ్రవరి 12తో ముగియనున్న రాష్ట్రపతి పాలన
- హింస తర్వాత గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన తొలి మెయితీ నేతగా గుర్తింపు

- మిగతా 2లో...

# శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి .. విచారణ కమిషన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ కీలక నిర్ణయం
- సిట్ నివేదిక, ఛార్జ్‌షీట్‌లో తేడాలు ఉన్నట్టు గుర్తింపు
- అసలు వాస్తవాలు తేల్చి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి, అసలు వాస్తవాలను వెలికితీసేందుకు ప్రత్యేక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంగళవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ సమర్పించిన నివేదిక, కోర్టులో దాఖలు చేసిన ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి అందిన సమాచారం మధ్య తీవ్రమైన తేడాలు ఉన్నట్టు కేబినెట్ గుర్తించింది. సిట్ విచారణలో వెలుగు చూసిన కొన్ని కీలక అంశాలను ఛార్జ్‌షీట్‌లో ఎందుకు చేర్చలేదనే విషయంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

ఈ మూడు అంశాల మధ్య ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి, అసలు సూత్రధారులను, వాస్తవాలను నిగ్గు తేల్చేందుకే విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కమిషన్ ద్వారా తిరుమల లడ్డూ పవిత్రతపై భక్తుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. విచారణ కమిషన్ నివేదిక అందిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని కేబినెట్ తెలిపింది.



# లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత...
## 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

- బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు వేటు వేసిన ఇన్చార్జి స్పీకర్
- ఛైర్ వైపు కాగితాలు విసిరి, సభకు అంతరాయం కలిగించారని ఆగ్రహం
- చైనా సరిహద్దు వివాదంపై చర్చకు పట్టుబట్టిన రాహుల్ గాంధీ
- మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తక ప్రస్తావనపై సభలో వాగ్వాదం

**పెన్ పవర్ డెస్క్:**పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, నిరసన పేరుతో కాగితాలను చింపి స్పీకర్ ఛైర్ వైపు విసిరారన్న కారణంతో 8 మంది కాంగ్రెస్ ఎంపీలను లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ ప్యానెల్ ఆఫ్ ఛైర్ పర్సన్స్ లో ఒకరైన దిలీప్ సైకియా (ప్యానెల్ స్పీకర్) ప్రకటించారు. సస్పెన్షన్ వేటు పడిన వారిలో అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గురుజీత్ సింగ్ ఆజులా, హిబి ఈడెన్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ యాదవరావు పడోలే, ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు."ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా - మిగతా 2లో...



# అమెరికాతో వాణిజ్య ఒప్పందం..
## వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్రం క్లారిటీ

- రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ లేదన్న కేంద్ర ప్రభుత్వం
- అమెరికా వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించేందుకు ససేమిరా
- వెనెజువెలా చమురు కొనుగోలు చేస్తామన్న కేంద్రం

- మిగతా 2లో...



# 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

- రాష్ట్రంలో ఆటవిక పాలనకు తెరలేపారన్న అనిల్ యాదవ్
- మరో మూడేళ్లు ఆటవిక పాలన భరిస్తామని వ్యాఖ్య
- సీఎం, డిప్యూటీ సీఎం ఫ్రస్ట్రేషన్ లో ఉన్నారన్న అనిల్

- మిగతా 2లో...

# ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...
## నేడు కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు

- రాష్ట్ర అభివృద్ధి, నిధుల సమీకరణే ప్రధాన అజెండా
- అమరావతి, విభజన హామీలపై చర్చించే అవకాశం
- ఐటీ, విద్యా రంగాల విస్తరణపై ప్రత్యేక దృష్టి



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ ఎంపీలు ఘనస్వాగతం

- మిగతా 2లో...



# పోటీదారులతో పోలిస్తే అమెరికాతో భారత్ మెరుగైన ఒప్పందాన్ని సాధించింది

- అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఉజ్వల భవిష్యత్తుకు శుభసూచకమన్న కేంద్రమంత్రి
- ఈ ఒప్పందాన్ని ప్రధాని మోదీ కొలిక్కి తీసుకువచ్చారన్న పీయూష్ గోయల్
- ఒప్పందంపై దేశాన్ని తప్పుదోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:** దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడకుండా పోటీదారులతో పోలిస్తే భారత్ మెరుగైన ఒప్పందాన్ని సాధించిందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం భారత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శుభసూచకమని ఆయన అన్నారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఈ ఒప్పందాన్ని ప్రధాని మోదీ కొలిక్కి తీసుకువచ్చారని అన్నారు. ఈ విషయంలో దేశమంతా ఆయనకు అభినందనలు తెలుపుతోందని అన్నారు.

- మిగతా 2లో...



# ఎస్ఎఫ్‌డీఆర్ పరీక్ష విజయవంతం...
## భారత రక్షణ రంగంలో కీలక ముందడుగు

- ఎస్ఎఫ్‌డీఆర్ టెక్నాలజీని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీవో
- ఒడిశాలోని చాందీపూర్ తీరంలో జరిగిన ప్రయోగం
- సుదూర గగనతల క్షిపణుల అభివృద్ధికి మార్గం సుగమం
- ఈ టెక్నాలజీతో భారత్‌కు పెరగనున్న వ్యూహాత్మక బలం

- మిగతా 2లో...

# విడదల రజనిపై కేసు నమోదు



- గత నెల 30న యడ్లపాడు దేవస్థానం వద్ద ఉద్రిక్తత
- రజనితో పాటు 21 మంది వైసీపీ నేతలపై దాడి
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించారని కేసు

- మిగతా 2లో...

# నెయ్యి కల్తీపై ఏపీ కేబినెట్ సీరియస్.. మంత్రుల ప్రెస్ మీట్...

- శ్రీవారి నెయ్యి కల్తీపై కేబినెట్ సుదీర్ఘ సమీక్ష
- సిబిఐ నివేదికలోని అంశాలపై మూడున్నర గంటల చర్చ
- గత ప్రభుత్వ హయాంలో భారీ అక్రమాలు జరిగాయన్న మంత్రులు
- దోషులపై చర్యలకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు నిర్ణయం
- తిరుమల పవిత్రతను కాపాడటమే లక్ష్యమని స్పష్టం చేసిన ప్రభుత్వం

- మిగతా 2లో...



## ఎడిటర్ వ్యూ

# మాడభూషి జీవితం నేటి తరానికి ఆదర్శం

మాడభూషి అనంత శయనం అయ్యం గార్ ప్రముఖ న్యాయవాది గా, సామాజిక కార్యకర్తగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా, అత్యుత్త మ పార్లమెంటు సభ్యుడిగా, వక్తగా, విశిష్ట పండితుడిగా, లోకసభ స్పీకర్‌గా, పాత తరానికి చెందిన జాతీయ నాయకులలో విశిష్ట స్థానం దక్కించు కున్నారు. అయ్యంగార్ 1891 ఫిబ్రవరి 4న ఆంధ్రప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక పట్టణం తిరుపతి సమీపంలో తిరుచనూరులో జన్మించారు. తిరుపతి లోని దేవస్థానం ఉన్నత పాఠశాలలో ప్రారంభ విద్యను పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం మద్రాసుకు వెళ్లారు. మద్రాసులోని పచయ్యప్ప కళాశాల నుండి బిఎ పట్టా పొందిన తరువాత, 1913 లో మద్రాస్ లా కాలేజీ నుండి న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు. 1912లో గణిత విషయ ఉపాధ్యాయు డిగా నియుక్తులై, 1915లో న్యాయ వాద వృత్తిలోకి ప్రవేశించారు. స్వల్ప వ్యవధిలో, ఒక ప్రొఫెషనల్ న్యాయవాదిగా, అసాధారణ సామర్థ్యంతో ఖ్యాతిని పొందారు. జీవనోపాధిని సంపాదించే సాధనం గా మాత్రమే న్యాయవాద వృత్తిని చూడక, భారత ప్రజల అవసరాలకు అనుగుణంగా దేశ న్యాయ వ్యవస్థను మెరుగు పరచడంలో ఆసక్తి చూపారు. అయ్యంగార్ చాలా చిన్న వయస్సు లోనే స్వాతంత్ర్య ఉద్యమం లోకి ప్రవేశించారు. తన సొంత రాష్ట్రం లోనే, బ్రిటిష్ వలస వాదానికి వ్యతి రేకంగా జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రముఖ వ్యక్తులలో ఒకరిగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో ఉండి, పోరాడటమే లక్ష్యంగా, 1934 లో కేంద్ర శాసన సభ ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించు కున్నప్పుడు, అయ్యం గార్ అధిక మెజారిటీతో సభకు ఎన్నికయ్యారు. వాస్తవాలు మరియు గణాంకాలతో ఆయన సహజమైన చర్చా నైపుణ్యాల ద్వారా, అయ్యంగార్ త్వరలోనే అసెంబ్లీలో తన వాదనా పటిమతో తనదైన ముద్ర వేశారు. మొదట వ్యక్తిగత సత్యాగ్రహ ప్రచారంలో తరువాత 1942 'క్విట్ ఇండియా ఉద్యమంలో' పాల్గొన్నం దుకు 1940, 1944 మధ్య అయ్యం గార్ దాదాపు మూడు సంవత్స రాలు జైలు శిక్ష అనుభవించారు. రాజకీయ స్వేచ్ఛ కోసం ఉద్యమం లో చురుకుగా పాల్గొనడమే కాకుండా, సమాజం లోని అణగా రిన వర్గాల, సామాజిక విముక్తి దిశగా, నిర్దేశించిన వివిధ కార్య కలాపాలలో అయ్యంగార్ పాల్గొ న్నారు. అంటరాని సామర్థ్యం వంటి సామాజిక చెడులతో పోరాడటానికి గాంధీజీ నిర్మాణాత్మక కార్యక్రమాల నుండి ప్రేరణ పొందిన అయ్యంగార్, హరిజనులకు ఆలయ ప్రవేశం, అంటరాని తనం నిర్మూలన కోసం ఉద్యమాలలో ముందంజలో ఉన్నా రు. తరువాత, హరిజన్ సేవక్ సంఘ అధ్యక్షుడిగా తమ సామర్థ్యంలో, హరిజనుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారు. ఆయన మొట్టమొదటి సారిగా చిత్తూరు మున్సిపల్ కౌన్సిల్ కు ఎన్నిక అయ్యారు. తరువాత, చిత్తూరు కో - ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం ఆంధ్ర ప్రావిన్షియల్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ఎంపిక అయి నారు. 1946-47 మధ్య కాలంలో పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ కార్య దర్శిగా కూడా పని చేశారు. రాజ్యాం గ అసెంబ్లీ సభ్యునిగా పని చేశారు. జి.వి.మవలంకర్‌ను రాజ్యాంగ అసెంబ్లీ (శాసనసభ) స్పీకర్‌గా ఎన్నుకున్న నేపథ్యంలో, అయ్యం గార్‌ను దాని డిప్యూటీ స్పీకర్‌గా ఎంపిక చేశారు. రాజ్యాంగ అసెంబ్లీ స్టీరింగ్ కమిటీలో కూడా పని చేశారు. 1950-52 మధ్య కాలంలో అయ్యంగార్ తాత్కాలిక పార్ల మెంటు డిప్యూటీ స్పీకర్‌గా కొన సాగారు. 1950 లో తాత్కాలిక పార్లమెంట్ మొదటి అంచనా కమిటీకి ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. సమావేశాలను నైపుణ్యంగా నిర్వహించారు. అయ్యంగార్ గొప్ప, సమర్థ వంతమైన పార్ల మెంటు సభ్యుడని నిరూపించు కున్నారు. పార్లమెంటరీ నిబంధన లను నిలబెట్టడానికి కట్టుబడి ఉన్నారు. 1957 లో రెండవ లోక్‌సభ ఏర్పడి నప్పుడు, అయ్యంగార్ ఐదేళ్ల పాటు ఆయనను స్పీకర్‌గా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. వాయిదా తీర్మా నాలు, బిల్లులు, తీర్మానాలు, స్టాండింగ్ కమిటీలు, కాలింగ్ అటెన్షన్ నోటీసులు మొదలైన వాటిపై అయ్యంగార్ పద్ధతి అనుసరణీయంగా మారింది. 1960 లో టోక్యోలో జరిగిన 49 వ ఇంటర్ పార్లమెంటరీ సమావేశానికి భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి నాయకుడిగా పనిచేసిన ఆయన, భారతదేశం లోని శాసన సభల ప్రిసైడింగ్ అధికారుల సమా వేశాల నిర్వహణలో ఆసక్తి చూపారు. 1962 సార్వత్రిక ఎన్ని కలలో అయ్యంగార్ మూడవ సారి లోక్‌సభకు ఎన్నికైనా, బీహార్ గవర్నర్‌గా పనిచేయడానికి వీలుగా ఆయన సభ్యత్వానికి రాజీనామా చేశారు. దాదాపు మూడు దశాబ్దాల విశిష్ట పార్లమెంటరీ జీవితంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. రాజకీయ జీవితాన్ని విడిచిపెట్టిన తరువాత, హరిజన్ సేవక్ సంఘ్, రామ్ విలాస్ సభ, చిత్తూరు డ్రామా టిక్ అసోసియేషన్స్, కాన్స్టిట్యూ షన్ క్లబ్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ వరల్డ్ ఫెడరల్ గవర్నమెంట్ తదితర సామాజిక - సాంస్కృతిక, విద్యా సంస్థలతో సంబంధం కొనసాగించారు. పార్లమెంటరీ జీవితం తరువాత, తన జీవితాంతం అయ్యంగార్ ఫిలాసఫీ, సంస్కృత సాహిత్యం, భారతీయ సంస్కృతి అధ్యయనం ప్రచారం పట్ల ఆయన ఎంతో ఆసక్తి చూపారు. కొంతకాలం సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సభ్యుడిగా, రిషికుల్ విశ్వ విద్యాలయ ఛాన్సలర్‌గా పని చేశారు. భారత పార్లమెంటుపై ఒక పుస్తకాన్ని కూడా రాశారు. మతాలు ప్రధానంగా మనిషికి, మనిషికి మధ్య ఉన్న తేడాలను తొలగించడానికి, మనిషిలో సోదర భావనను పెంపొందించ డానికి తద్వారా అతన్ని ఉద్ధరించడానికి సహాయపడతాయని నమ్మారు. అయ్యంగార్ ప్రకారం, ఉన్నత కులం లేదా తక్కువ కులం వంటివి ఏవీ లేవు, కానీ ఉన్నత చైతన్యం, తక్కువ చైతన్యం మాత్రమే ఉన్నాయి, ఈ రెండింటికి పుట్టుకతో సంబంధం లేదు. పుట్టుక ప్రాతిపదికన ఆరాధన హక్కును తిరస్కరించడం దైవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరం అని నమ్మారు. ఈ నమ్మకమే హిందూ దేవాలయాల లోకి ప్రవేశించాలన్న దళితుల వాదనకు మద్దతు ఇవ్వడానికి ఆయన్ని ప్రేరేపించింది. బీహార్ గవర్నర్‌గా పూర్తి కాలం పనిచేసిన తరువాత, శేష జీవితం గడపడానికి తన స్వగ్రామమైన తిరుపతికి తిరిగి వచ్చి, అయ్యం గార్ 1978 మార్చి 19 న తన 87 వ ఏట చివరి శ్వాస తీసుకునే వరకు సేవలు అందించారు. నిబద్ధత కలిగిన వ్యక్తిగా చరిత్రలో నిలిచారు.

# లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత...

- మొదటి పేజి తరువాయి

స్తంభింపజేయడం, ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం" అని దిలీప్ సైకియా వ్యాఖ్యానించారు.

అంతకుముందు, సరిహద్దుల్లో చైనా ఆక్రమణల అంశంపై చర్చించాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకానికి సంబంధించిన ఓ మ్యాగజైన్ కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, ధృవీకరించని వార్తా కథనాలను సభలో చదవకూడదని ప్యానెల్ స్పీకర్ సైకియా అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ స్పందిస్తూ.. "మాట్లాడటానికి నాకు ఎవరి అనుమతి అవసరం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిని.. నాకు పర్మిషన్ అనే పదం వాడటం సరికాదు" అని మండిపడ్డారు. తూర్పు లడఖ్‌లో ఘర్షణల వల్ల భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై ప్రధాని స్పందన ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. ఈ సమయంలోనే అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. విపక్ష సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గందరగోళం మధ్యే సస్పెన్షన్ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. టీడీపీ ఎంపీ జి.ఎం. హరీశ్ బాలయోగి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ, సభలో నిరసనల హోరు తగ్గకపోవడంతో ప్రసంగం కొనసాగలేదు.

# నెయ్యి కల్తీపై ఏపీ కేబినెట్ సీరియస్..

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి కల్తీ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర కేబినెట్ తీవ్రంగా స్పందించింది. మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఇతర అజెండా అంశాలను పక్కనపెట్టి, కేవలం ఈ అంశంపైనే సుమారు మూడున్నర గంటల పాటు సుదీర్ఘంగా చర్చించింది. కోట్లాది మంది హిందువుల మనోభావాలతో ముడిపడిన ఈ వ్యవహారంలో దోషులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని, తిరుమల పవిత్రతను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని కేబినెట్ అభిప్రాయపడింది. సీబీఐ సిట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టేందుకు ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. సమావేశం అనంతరం మంత్రులు కొలుసు పార్థసారథి, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ మీడియా సమావేశంలో కేబినెట్ చర్చల వివరాలను వెల్లడించారు.

ఈ అంశంపై రాజకీయ ప్రయోజనాలు ఆశించడం లేదని, కేవలం భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, శ్రీవారి క్షేత్ర పవిత్రతను పునరుద్ధరించడమే తమ లక్ష్యమని మంత్రులు స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా మంత్రులందరూ ఈ అంశంపై తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించారని తెలిపారు.

**కొలుసు పార్థసారథి ఏమన్నారంటే..**

మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, "కోట్లాది మంది హిందువులు ఆరాధించే ఏడుకొండలవాని సన్నిధిలో జరిగిన ఈ మహాపాపం గురించి సీబీఐ ఇచ్చిన నివేదికపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. హిందువుల మనోభావాలను, తిరుమల పవిత్రతను కాపాడటానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై మంత్రులందరూ అభిప్రాయాలు తెలిపారు. సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసినప్పటికీ, కోర్టు ఇంకా కాగ్నిజెన్స్ లోకి తీసుకోలేదు. అయితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ తప్పిదాలను సరిదిద్దేందుకు, బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని అన్నారు.

**పయ్యావుల కేశవ్ వివరణ..**

ఈ వ్యవహారంలోని సాంకేతిక, చట్టపరమైన అంశాలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. "సీబీఐ నుంచి ప్రభుత్వానికి 11 పేజీల నివేదిక అందింది. ఇందులో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఉద్దేశపూర్వక తప్పిదాలను స్పష్టంగా పేర్కొన్నారు. ఎన్‌డీబీ-సీఏఎల్ఎఫ్ ఇచ్చిన ల్యాబ్ రిపోర్ట్ ప్రకారం నెయ్యిలో సోయాబీన్, ఫిష్ ఆయిల్, బీఫ్ టాలో (జంతు కొవ్వు), లార్డ్ వంటివి ఉండే అవకాశం ఉందని (సస్పెక్టెడ్ అడల్టరెంట్స్) తేలింది. ఈ నివేదిక ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనాడు ఆరోపణలు చేశారు" అని కేశవ్ తెలిపారు.

"2022లోనే సీఎఫ్‌టీఆర్ఐ రిపోర్టులో కల్తీ జరిగిందని తేలినా, నాటి టీటీడీ అధికారులు, పాలకమండలి ఛైర్మన్ దానిని తొక్కిపెట్టారు. గతంలో చంద్రబాబు హయాంలో నెయ్యి కొనుగోలుకు కఠిన నిబంధనలు పెట్టారు. కానీ, వైసీపీ ప్రభుత్వం వచ్చాక కేవలం ఐదు నెలల్లోనే ఆ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా సడలించారు. పాలు సేకరించే సామర్థ్యం లేని సంస్థలకు, టర్నోవర్ తగ్గించి, అనుభవం లేని సంస్థలకు టెండర్లు కట్టబెట్టారు. బోలే బాబా వంటి సంస్థలకు టెండర్ దక్కించుకోవడానికి వైవీ సుబ్బారెడ్డి పీఏ ప్రయత్నించినట్లు కూడా ఆరోపణలున్నాయి. ఫేక్ డాక్యుమెంట్లతో టెండర్లలో పాల్గొన్నా అధికారులు అడ్డుకోలేదు. ఈ తప్పులన్నింటికీ నాటి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఏఈవో ధర్మారెడ్డి, సీఏవో బాలాజీ బాధ్యులని సీబీఐ నివేదికలో పేర్కొంది. వారిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది," అని పయ్యావుల కేశవ్ వివరించారు.

**నాదెండ్ల మనోహర్ స్పందన..**

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ఈ అంశంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామని చెప్పారు. "కేబినెట్ సమావేశానికి అడ్వకేట్ జనరల్‌ను కూడా ఆహ్వానించి న్యాయపరమైన సలహాలు తీసుకున్నాం. భక్తుల మనోభావాలతో ఆడుకున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. 2022లో కల్తీ రిపోర్ట్ వచ్చాక, గత ప్రభుత్వం ఒక్కసారి కూడా నెయ్యి శాంపిల్స్‌ను టెస్టుకు పంపలేదు. ఎందుకంటే అందులో అసలు నెయ్యే లేదు. కానీ, మా కూటమి ప్రభుత్వం వచ్చాక 12 నుంచి 15 సార్లు నాణ్యతా పరీక్షలు చేయించాం. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నదే మా ప్రభుత్వ ఉద్దేశం" అని స్పష్టం చేశారు.

**సత్యకుమార్ యాదవ్ ఆరోపణలు..**

మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, వైసీపీ నాయకత్వం హిందూ ధర్మం

మూలాలనే దెబ్బతీసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. "కల్తీ జరిగిందని వైసీపీ నేతలే ఒప్పుకుంటున్నారు. అంటే, శ్రీవారి ప్రసాదంలో కల్తీని సమర్థిస్తున్నారా? అసలు పాలు లేకుండా నెయ్యి ఎలా తయారు చేస్తారు? రూ.250 కోట్ల అవినీతి కోసం కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీశారు. గతంలో తిరుమలలో ఏడు కొండలకు బదులు రెండే ఉన్నారని వాదించడం, అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించడం, డిక్లరేషన్ ఇవ్వకుండా దర్శనాలు చేయడం వంటి చర్యలతో ఆలయ పవిత్రతను మంటగలిపారు. ఈ బోలే బాబా డైరీని దొడ్డిదారిన తెచ్చిన అలీబాబా ఎవరో, దాని వెనకున్న 40 దొంగలు ఎవరో ప్రజలకు తెలియాలి," అని సత్యకుమార్ యాదవ్ ఘాటుగా విమర్శించారు.

# మణిపూర్ నూతన ముఖ్యమంత్రిగా మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు ఖేమ్‌చంద్ సింగ్

మణిపూర్‌లో ఏడాదిగా కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితికి తెరపడింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా అసెంబ్లీ మాజీ స్పీకర్ యుమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఆయనను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నట్లు పార్టీ ప్రకటించింది. రాష్ట్రంలో జాతుల మధ్య హింస ప్రజ్వరిల్లిన నేపథ్యంలో, అప్పటి ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో గతేడాది ఫిబ్రవరి 13 నుంచి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా బీజేపీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయంతో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. మెజారిటీ మైతీ వర్గానికి చెందిన ఖేమ్‌చంద్ సింగ్, గతంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో సింగ్జమీ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున గెలుపొందారు. ఖేమ్‌చంద్ సింగ్ శ్రీకృష్ణుని భక్తుడు. అంతేకాకుండా, సంప్రదాయ టేక్వాండో క్రీడలో 5వ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించిన తొలి భారతీయుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. హింస చెలరేగిన తర్వాత ఇటీవల గిరిజన ప్రాబల్యం ఉన్న ఉఖ్రుల్, కమ్‌జోంగ్ జిల్లాల్లో పర్యటించిన తొలి మైతీ నేతగా ఆయన నిలిచారు. ముఖ్యమంత్రి ఎన్నిక ప్రక్రియ కోసం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్‌ను కేంద్ర పరిశీలకుడిగా నియమించింది. అధిష్ఠానం ఆదేశాలతో బీజేపీ, మిత్రపక్షాల ఎమ్మెల్యేలు ఢిల్లీకి చేరుకుని ఈ సమావేశంలో పాల్గొన్నారు. 60 మంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్రపక్షాలైన ఎన్పీపీకి ఆరుగురు, ఎన్పీఎఫ్‌కు ఐదుగురు ఎమ్మెల్యేల బలం ఉంది.

# ఎస్ఎఫ్‌డీఆర్ పరీక్ష విజయవంతం...

భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) మరో కీలక విజయాన్ని అందుకుంది. సాలిడ్ ఫ్యూయల్ డక్టెడ్ రామ్‌జెట్ (ఎస్ఎఫ్‌డీఆర్) టెక్నాలజీని ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) నుంచి విజయవంతంగా ప్రదర్శించింది. ఈ పరీక్షతో సుదూర గగనతల క్షిపణుల (ఎయిర్-టు-ఎయిర్ మిసైల్స్) తయారీలో భారత్ స్వయంసమృద్ధి దిశగా మరో ముందడుగు వేసినట్లయింది.

మంగళవారం ఉదయం 10:45 గంటల సమయంలో ఈ పరీక్షను నిర్వహించారు. ముందుగా గ్రౌండ్ బూస్టర్ సాయంతో క్షిపణి వ్యవస్థను నిర్దేశిత వేగానికి చేర్చారు. ఆ తర్వాత, నాజిల్-లెస్ బూస్టర్, రామ్‌జెట్ మోటార్ వంటి అన్ని ఉప వ్యవస్థలు ప్రణాళిక ప్రకారం అత్యంత కచ్చితత్వంతో పనిచేశాయి. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఐటీఆర్‌లో ఏర్పాటు చేసిన ట్రాకింగ్ వ్యవస్థల ద్వారా నమోదు చేసి, ధృవీకరించారు.

ఈ అత్యాధునిక టెక్నాలజీ విజయవంతం కావడంతో భారత్‌కు గగనతలంలో గణనీయమైన వ్యూహాత్మక ప్రయోజనం లభించనుంది. శత్రు విమానాలను చాలా దూరం నుంచే అడ్డుకునే సామర్థ్యం భారత వాయుసేనకు అందుబాటులోకి వస్తుంది. దీంతో ఈ పరిజ్ఞానం కలిగిన కొద్ది దేశాల సరసన భారత్ చేరింది. డీఆర్‌డీవోకు చెందిన డీఆర్‌డీఎల్, హెచ్ఈఎంఆర్ఎల్, ఆర్‌సీఐ వంటి ప్రయోగశాలలు సంయుక్తంగా ఈ పరీక్షను నిర్వహించాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, సంబంధిత పరిశ్రమలను అభినందించారు. ఇది భారత రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఇంకా ఎన్నాళ్లీ బఫర్ జోన్లు?

ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, చైనా విషయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి కార్యాలయాన్ని (పీఎంఓ) ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆరు సూటి ప్రశ్నలు సంధించారు. లడఖ్ సరిహద్దుల్లో చైనా దూకుడు, బఫర్ జోన్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒవైసీ తన ప్రశ్నల్లో, "చైనాతో ఎలాంటి ఒప్పందం కుదుర్చుకున్నారు? ఏప్రిల్ 2020కి ముందు మన సైన్యం పెట్రోలింగ్ నిర్వహించిన అన్ని ప్రాంతాల్లో ఇప్పుడు గస్తీ కాయగలదా? ఒకవేళ లేకపోతే, దానికి కారణమేంటి? ఈ బఫర్ జోన్లు ఎంతకాలం కొనసాగుతాయి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అంతేకాకుండా, "చైనాను చూసి ఎందుకు అంతగా భయపడుతున్నారు? చైనా సరిహద్దుల్లో కాల్పులు జరపకుండా మన సైన్యంపై ఇన్ని ఆంక్షలు ఎందుకు విధించారు? వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ)పై చైనా అవగాహననే బఫర్ జోన్లకు ప్రామాణికంగా మార్చారు" అని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గత డిసెంబర్‌లో వచ్చిన 'ది ఎకానమిస్ట్' మ్యాగజైన్‌ను ప్రస్తావిస్తూ ఒవైసీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. "మీ ప్రభుత్వమే ఆ విదేశీ జర్నలిస్టును లడఖ్‌కు తీసుకెళ్లింది. 2020 నుంచి లడఖ్ సరిహద్దుల్లో చైనా మౌలిక సదుపాయాల అభివృద్ధి రెట్టింపు అయిందని ఆ కథనం పేర్కొంది. మనకంటే నాలుగు రెట్లు వేగంగా చైనా నిర్మాణాలు చేపడుతోందని కూడా తెలిపింది. ఇదంతా జరుగుతుంటే మనం ఎలా అనుమతిస్తున్నాం?" అని ఒవైసీ ప్రశ్నించారు.

అంతర్జాతీయ సంబంధాలపైనా ఆయన స్పందించారు. "పాకిస్థాన్‌కు చైనా అందిస్తున్న సైనిక సహకారాన్ని మీరు ఆపగలిగారా? ఒకవేళ ఆపలేకపోతే, చైనాతో మన స్నేహం వల్ల ప్రయోజనం ఏంటి?" అని ప్రశ్నించారు. చివరగా, పార్లమెంటు పనితీరుపై కూడా ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "ఈ కీలక అంశంపై ప్రతిపక్షాలు ప్రశ్నలు అడిగే అవకాశం లేకుండా పార్లమెంటును సజావుగా సాగనివ్వడం లేదని నేను భావిస్తున్నాను. రేపు సభలో గందరగోళం మధ్య పీఎంఓ నుంచి ఒక ప్రకటన వెలువడుతుంది అనుకుంటా" అని పేర్కొన్నారు. "ప్రభుత్వం తనకు సరైనదని భావించినదాన్ని కాకుండా, దేశానికి, ప్రజలకు ఏది మంచో అది చేయాలి" అని హితవు పలికారు. ఒవైసీ ప్రశ్నలు జాతీయ భద్రత, విదేశాంగ విధానంపై మరోసారి రాజకీయ చర్చను రేకెత్తించాయి.

# విడదల రజనిపై కేసు నమోదు

ఏపీలో వైసీపీ నేతలపై వరుసగా కేసులు నమోదవుతున్నాయి. తాజాగా మాజీ మంత్రి విడదల రజనిపై కేసు నమోదయింది. యడ్లపాడు పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. ఆమెతో పాటు మరో 21 మంది వైసీపీ నేతలపై కూడా కేసు నమోదయింది. కేసు వివరాల్లోకి వెళితే... గత నెల 30న యడ్లపాడులోని దేవస్థానానికి తన అనుచరులతో పాటు విడదల రజని వెళ్లారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని చెపుతూ... ఆలయాన్ని శుద్ధి చేయడానికి ఆమె యత్నించారు. అయితే, ఆలయంలోకి వెళ్లకుండా టీడీపీ నేతలు ఆమెను అడ్డుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో లోపలకు వెళతామని వైసీపీ నేతలు పట్టుబట్టడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు వైసీపీ నేతలకు సర్దిచెప్పి వెనక్కి పంపించారు. ఈ క్రమంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించారంటూ విడదల రజని, ఆమె అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా అంబటి రాంబాబు, జోగి రమేశ్ లపై కూడా పోలీసు కేసులు నమోదైన సంగతి తెలిసిందే. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు అంబటిపై... నారా లోకేశ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు జోగి రమేశ్ పై కేసులు నమోదయ్యాయి. అంబటికి మేజిస్ట్రేట్ రిమాండ్ కూడా విధించారు.

## ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...
## నేడు కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు

- మొదటి పేజి తరువాయి

పలికారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ ఎంపీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కాగా, రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి పనులపై చర్చించేందుకు, నిధులు రాబట్టేందుకు లోకేశ్ రేపు (ఫిబ్రవరి 4) కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశం కానున్నారు. ఈ రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న లోకేశ్, బుధవారం పార్లమెంట్ భవనంలో పలువురు కేంద్ర మంత్రులతో కీలక భేటీలు జరపనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలో ఐటీ రంగం విస్తరణ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటు, విద్యారంగ సంస్కరణలు వంటి అంశాలపై చర్చించనున్నారు. వీటితో పాటు ఏపీ విభజన చట్టంలోని హామీల అమలు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, కొత్త ప్రాజెక్టుల మంజూరు వంటి విషయాలపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపనున్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల మంత్రులతో లోకేశ్ చర్చించనున్నారు. అలాగే, రాష్ట్రంలో పురోగతిలో ఉన్న రూ. 92,649 కోట్ల పనుల వివరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై హై-స్పీడ్ రైల్వే కారిడార్ల అంశంపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యే అవకాశం కూడా ఉంది. కీలక సమావేశాల అనంతరం బుధవారం రాత్రికి ఆయన తిరిగి ఉండవల్లిలోని నివాసానికి చేరుకోనున్నారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం..

అమెరికాతో వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో, రైతుల ప్రయోజనం అంశంపై భారత ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం జరిగిందని, అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత్ కట్టుబడి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ పోస్టు నేపథ్యంలో విపక్షాల నుంచి విమర్శలు వచ్చాయి. దీంతో కేంద్రం స్పందించింది. అమెరికా మన దేశానికి ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు మొదటి నుంచి అంగీకరించడం లేదని స్పష్టం చేసింది. వాణిజ్య ఒప్పందం నేపథ్యంలోనూ అదే విషయాన్ని స్పష్టం చేశామని పేర్కొంది. వెనెజువెలా చమురు కొనుగోలు అంశం పరిశీలనలో ఉందని తెలిపింది. ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు మనం వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు చేయలేదని, ఇప్పుడు వాటిని ఎత్తివేశారని పేర్కొన్నారు. చమురు కొనుగోలు చేస్తామన్నారు. అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులు చాలా తక్కువకు వస్తాయి. వాటిపై సుంకాలు తగ్గిస్తే మన దేశంలో రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇంతకాలం వాణిజ్య చర్చల ప్రతిష్ఠంభనకు ఇది ప్రధాన కారణం. మన రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి వాణిజ్యం ఒప్పందం కోసం కేంద్రం ఆసక్తి చూపలేదు. ఇప్పుడు వాణిజ్య ఒప్పందం కుదరడంతో వస్తున్న విమర్శలకు కేంద్రం స్పష్టతనిచ్చింది.

## పోటీదారులతో పోలిస్తే అమెరికాతో భారత్ మెరుగైన ఒప్పందాన్ని సాధించింది

- మొదటి పేజి తరువాయి

ఈ ఒప్పందంతో పేదలు, రైతులు, యువత, మత్స్యకారులకు అపారమైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై పార్లమెంటులో ప్రకటన చేద్దామని భావించానని, కానీ రాహుల్ గాంధీ నేతృత్వంలోని ప్రతిపక్షం గందరగోళ పరిస్థితులను సృష్టించిందని అన్నారు. ఈ ఒప్పందంపై దేశాన్ని తప్పుదోవ పట్టించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో మన దేశ వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల ప్రయోజనాలను ప్రధాని మోదీ పరిరక్షించారని అన్నారు. నరేంద్ర మోదీ, ట్రంప్ మధ్య ఉన్న సత్సంబంధాల వల్లనే రెండు దేశాల మధ్య ఈ వాణిజ్య ఒప్పందం కుదిరిందని అన్నారు. సుంకాల తగ్గింపు ప్రకటన ట్రంప్ నుంచి వచ్చిందని, వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన తుది వివరాలను ఖరారు చేశాక, సంయుక్త ప్రకటన విడుదల చేస్తామని అన్నారు.

## 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతూ కూటమి నేతలు ఆటవిక పాలనకు తెరలేపారని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఏపీని రావణకాష్ఠంగా మార్చారని మండిపడ్డారు. మరో మూడేళ్ల పాటు ఆటవిక పాలనను భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 2029లో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని

అన్నారు. కాపు, బీసీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అనిల్ విమర్శించారు. తిరుమల లడ్డూ గురించి దుష్ప్రచారం చేసి అడ్డంగా దొరికేశారని... దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నేతలపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫ్రస్ట్రేషన్ లో ఉన్నారని ఎద్దేవా చేశారు. కూటమి నేతలకు దమ్ముంటే పోలీసు వ్యవస్థను పక్కన పెట్టి సవాలు విసరాలని ఛాలెంజ్ చేశారు.

# రాజుల పండగలో అవార్డు విజేత దంపతులకు ఘన సత్కారం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఫిబ్రవరి 3** :ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అవార్డు పొందిన గ్రామ రెవెన్యూ సేవకుడు పసుపులేటి సూర్యనారాయణ దంపతులకు మంగళవారం రాజులు పండగ సందర్భంగా గూడెం కోలని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.పండగ వాతావరణంలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సేవా విధానంలో చూపిన నిబద్ధతకు అభినందనలు తెలియజేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# వాహనదారుడు లు హెల్మెట్ల వినియోగంపై అవగాహన కార్యక్రమం






**గాజువాక పెన్ పవర్, ఫిబ్రవరి 03:** ఎస్ బి టి హోటల్, గాజువాకలో జరిగిన సమావేశంలో 14 పెట్రోల్ బంక్ మేనేజర్లతో మాట్లాడి, నగర పోలీస్ కమిషన ర్ ఆదేశాల మేరకు హెల్మెట్ లో వినియోగించని వాహనదారులకు పెట్రోల్ బంకులో పెట్రోలు పోయరాదని, వాహనం పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనాలకు పెట్రోలు పోయకూడదని నియమాలను తప్పనిసరిగా పెట్రోల్ బంక్ యజమానులు మేనేజర్లు పాటించాలని అన్నారు.

అదేవిధంగా, ఓల్డ్ గాజువాక జంక్షన్ లో ప్లే కార్డులు చూపుతూ, నినాదాలు చేస్తూ ప్రజలకు ఈ నియమాల ప్రాముఖ్యతను వాహనదారులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని పెట్రోల్ బంకు మేనేజర్లు సూపర్వైజర్లు ఇందులో పాల్గొన్నారు అలాగే గాజువాక ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ శాంతారాం మరియు రాధాకృష్ణలు ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రాం ను నిర్వహించారు.

# జీకే.వీధిలో మెగా జాబ్ మేళా!

## 15 కంపెనీలతో భారీ భర్తీ అవకాశాలు

### నిరుద్యోగ యువతకు 1000కు పైగా ఉద్యోగ అవకాశాలు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 3:** శ్రీ సాయి అశ్విని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఫిబ్రవరి 7 వ తేదీన జీకే వీధి ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని నిరుద్యోగ యువతకు వారి అర్హత ప్రకారం ఉద్యోగాలు పొందే అవకాశం కల్పించేందుకు ఏర్పాటు చేయబడింది.జీకే వీధి మండలంలో నివసిస్తున్న అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు. యితర రాష్ట్రాలు, మన రాష్ట్రంలోని కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి వచ్చి, అభ్యర్థుల అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలను చూపిస్తారు.మొత్తం 15 కంపెనీలు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ జాబ్ మేళాలో కనీసం 10వ తరగతి నుంచి డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ వరకు అన్ని అర్హత కలిగిన అభ్యర్థులకు అవకాశం ఉంది. ప్రత్యేకంగా వైప్రో, టాటా ఎలక్ట్రానిక్స్, బ్యాంకింగ్ సంస్థలు, విశాఖ స్థానిక కంపెనీలు మొదలైన సంస్థలలో 1000కి పైగా ఖాళీలు ఉన్నాయని తెలిపింది.నిరుద్యోగ యువత దూర ప్రాంతాలకు వెళ్లే అవకాశం లేకపోవడంతో, వారికి సౌకర్యవంతంగా ఉండే విధంగా ఈ జాబ్ మేళాను మండలంలోనే నిర్వహిస్తున్నామని శ్రీ సాయి అశ్విని ఎడ్యుకేషనల్ సొసైటీ తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని వారు కోరారు.కంపెనీలు, ఖాళీలు, ఇతర వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 7365968131.




# ప్రతి స్కూల్‌లో మౌలిక వసతులు తప్పనిసరి

## అంచనాలు సిద్ధం చేస్తే నిధులు సమకూరుస్తా ఎమ్మెల్యే గంటా



**భీమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 3** :భీమిలి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ దిశగా నియోజకవర్గ పరిధిలోని 285 స్కూల్స్‌కు అవసరమైన మౌలిక వసతులపై సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. అంచనాలు సిద్ధం చేస్తే ప్రభుత్వంతో పాటు సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా అవసరమైన మొత్తాన్ని సమకూరుస్తానని హామీ ఇచ్చారు.

మంగళవారం ఎంవీపీ కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో ఎమ్మెల్యే గంటా సమీక్ష సమావేశం నిర్వహించారు. వందేళ్ల చరిత్ర కలిగిన భీమిలి హైస్కూల్‌తో పాటు ఆనందపురం, పద్మనాభం మండలాల్లో ఒక్కో పాఠశాలను ఎంపిక చేసి, ఒక్కో స్కూల్‌కు రూ.5 కోట్ల చొప్పున కేటాయించి సమగ్ర అభివృద్ధి చేపడతామని ఆయన తెలిపారు.ప్రతి పాఠశాలకు ప్రహరీ, తాగునీరు, వాడుక నీటి సదుపాయం, ఫ్లోరింగ్, శుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం లేదా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి.ఎస్.ఆర్.) నిధుల ద్వారా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

'మన బడి -- మన భవిష్యత్' పథకం కింద భీమిలి నియోజకవర్గానికి కేటాయించిన రూ.52 కోట్లలో ఇప్పటికే పెయింటింగ్, ప్లాస్టరింగ్ వంటి పనుల కోసం రూ.25 కోట్లు ఖర్చు చేసినట్లు సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారావు తెలిపారు. అదనపు తరగతి గదులు, ప్రహరీల నిర్మాణానికి మిగిలిన నిధులు ఇంకా విడుదల కావాల్సి ఉందని ఆయన వివరించారు.శిథిలావస్థలో ఉన్న మధురవాడ లక్ష్మీవానిపాలెం అప్పర్ ప్రైమరీ స్కూల్ భవనం, ప్రహరీలు విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, అది సాధ్యం కాకపోతే విద్యార్థులను సురక్షితమైన ప్రత్యామ్నాయ భవనానికి తరలించాలని సూచించారు. లక్ష్మీవానిపాలెం స్కూల్‌ను చంద్రంపాలెం హైస్కూల్‌లో విలీనం చేయాలని ప్రతిపాదించినప్పటికీ, స్థానికులు అంగీకరించలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. ప్రహరీలు, తరగతి గదుల నిర్మాణంపై సిబ్బందికి ఇప్పటికే పరిశీలన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

రాష్ట్రంలోనే అతిపెద్ద హైస్కూల్‌గా పేరుగాంచిన చంద్రంపాలెం హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య, ఫలితాలు తగ్గడాన్ని ఎమ్మెల్యే గంటా తీవ్రంగా పరిగణించాలని సూచించారు. పాఠశాలల మౌలిక వసతుల అంచనాల నివేదిక సిద్ధమైన అనంతరం పూర్తి స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో ఆర్.జె.డి. భాస్కర్, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చంద్రశేఖర్, నాలుగు మండలాల విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ రైల్వే స్టేషన్‌లో కృత్రిమ మేధస్సు ఆధారిత

- రైలు రోబోకాప్ "ఏఎస్‌సీ అర్జున్" కీలక విజయం
- అలవాటు నేరస్తుల గుర్తింపు అరెస్టుతో ప్రయాణికుల భద్రతకు మరింత బలం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 03** :ప్రయాణికుల భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో చారిత్రక విజయాన్ని సాధించారు. కృత్రిమ మేధస్సు ఆధారిత ముఖ గుర్తింపు వ్యవస్థతో కూడిన రైలు రోబోకాప్ "ఏఎస్‌సీ అర్జున్" సహాయంతో అలవాటు నేరస్తులను తక్షణమే గుర్తించి అదుపులోకి తీసుకోవడంలో రైల్వే రక్షణ దళం విజయవంతమైంది.2026 ఫిబ్రవరి 2వ తేదీ రాత్రి సుమారు 8 గంటల 10 నిమిషాల సమయంలో స్టేషన్‌లో గస్తీ మరియు పర్యవేక్షణ విధుల్లో ఉన్న రైలు రోబోకాప్ "ఏఎస్‌సీ అర్జున్" ఒక అనుమానితుడిని గుర్తించింది. ముందుగా నమోదు చేసిన నేరస్తుల సమాచారంతో అతని ముఖాన్ని సరిపోల్చి వెంటనే విశాఖపట్నం రైల్వే రక్షణ దళం కెమెరా నియంత్రణ కేంద్రానికి హెచ్చరిక పంపింది.ఈ హెచ్చరిక అందుకున్న విధి నిర్వహణలో ఉన్న కెమెరా సిబ్బంది ప్రధాన కానిస్టేబుల్ బి.ఎస్. నారాయణ ప్రత్యక్ష దృశ్యాలను పరిశీలించి, అక్కడే ఉన్న వాల్తేర్ విభాగం నేర నివారణ బృందంతో పాటు విధి నిర్వహణలో ఉన్న ఉప పరిశీలకుడు వి. కీర్తి రెడ్డీకి సమాచారం అందించారు.

వెంటనే స్పందించిన బృందం సమన్వయంతో తనిఖీలు నిర్వహించి హడపా శివ (39) అనే అలవాటు నేరస్తుడిని, అతని సహచరుడు జి. భంగారును అదుపులోకి తీసుకున్నారు.తనిఖీల సమయం లో ఇద్దరూ చెల్లుబాటు అయ్యే ప్రయాణ టికెట్లు చూపలేకపోవడంతో వారిని విశాఖపట్నం రైల్వే రక్షణ దళం కార్యాలయానికి తరలించారు. వారి గత చరిత్రను పరిశీలించగా, రాయగడ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు సంవత్సరాలుగా దొంగత నం, దోపిడీ, గుంపు దాడులు, హింసాత్మక చర్యలు, ఆయుధాలకు సంబంధించిన కేసులు సహా అనేక తీవ్రమైన నేరాల్లో నమోదైన కఠిన అలవాటు నేరస్తులుగా తేలింది.ఈ అరెస్టు విషయాన్ని వెంటనే విశాఖపట్నం ప్రభుత్వ రైల్వే పోలీసులకు తెలియజేసి, రైల్వే రక్షణ దళం మరియు ప్రభుత్వ రైల్వే పోలీసుల సంయుక్తం గా విచారణ చేపట్టారు. సమగ్ర విచారణ అనం తరం, చెల్లుబాటు అయ్యే అనుమతి లేకుండా స్టేషన్ పరిధిలోకి ప్రవేశించిన నేరస్తులను ప్రవేశ దశలోనే రైలు రోబోకాప్ "ఏఎస్‌సీ అర్జున్" లోని కృత్రిమ మేధస్సు ఆధారిత ముఖ గుర్తింపు వ్యవస్థ గుర్తించినట్లు నిర్ధారించారు.టికెట్లు లేకుండా ప్రయాణిస్తున్నట్లు తేలడంతో, ఇద్దరిపై భారతీయ రైల్వే



చట్టం--1989 (2003 సవరణ) ప్రకారం చర్యలు చేపట్టారు. తదుపరి చట్టపర మైన చర్యల కోసం రాయగడ పోలీసులకు కూడా సమాచారం అందించారు. ఈ సందర్భంగా విభాగీయ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా మాట్లాడుతూ, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రజా ప్రదేశంలో కృత్రిమ మేధస్సు సాంకేతికత సహాయంతో అలవాటు నేరస్తులను తక్షణమే గుర్తించి అదుపులోకి తీసుకోవడం ఒక గొప్ప విజయం అని అన్నారు. రైల్వే భద్రతను బలోపేతం చేయడంలో, నేరాల ను ముందుగానే అడ్డుకోవడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంత ప్రభావవంతమో ఈ ఘటన స్పష్టంగా చూపుతోందని ఆయన తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# "60 ఏళ్ల సంప్రదాయం మాయం... గిరిజన జాతర బోసిపోయి వైనం"





గూడెం కొత్తవీధి మండలంలోని లక్కవరపు పేట పంచాయితీకి చెందిన కే.కోడిసింగి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నందీశ్వర శివలింగం స్వామి వారి జాతర ఈసారి సాధారణ స్థాయిలోనే ముగిసింది. గ్రామస్థులు, పెద్దలు ఈ విధంగా వైభవంగా జరగాల్సిన జాతరం బోసిపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలో 16 పంచాయతీల పరిధిలో జనవరి నుంచి మార్చి వరకు గిరిజన జాతరలు నిర్వహించేవి. అయితే ఈ సంవత్సరం జాతరల ఘనత్వం గణనీయంగా తగ్గిపోయింది. 60 సంవత్సరాల క్రితం నుంచి ప్రతి ఏడాది ఒకసారి మూడు రోజుల పాటు జరగే ఈ జాతర, గతంలో చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు సంప్రదాయ బద్ధంగా వస్తూ, పండగ వాతావరణంలో ఉత్సాహంగా నిర్వహించేవారు.కానీ కాలం మారడంతో పరిస్థితులు అనుకూలించక పోయాయి. మూడు రోజుల పాటు జరిగే జాతరను నిర్వహించడానికి అవసరమైన ఆర్థిక వ్యవస్థ వెనుకబడడంతో, ఈ ఏడాదే గుడికి రంగులు వేయలేని స్థితి ఏర్పడింది. గ్రామస్తులు చందాలు కూడా సేకరించలేకపోవడంతో, ఈసారి జాతర ఒక రోజు మాత్రమే పూజాభిషేకాలతో నిర్వహించాల్సి వచ్చింది.గ్రామస్థులు, పెద్దలు మాట్లాడుతూ, "గిరిజనుల సంప్రదాయాన్ని నిలుపుకోవాలంటే ప్రభుత్వం, గ్రామ యాజమాన్యం, స్థానిక నాయకులు కలిసి ఈ జాతరకు మద్దతుగా నిలవాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

## శ్రవణ్ కుమార్ కుటుంబానికి 2.20 లక్షల రూపాయలు CMRF సాయం అందజేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్ గారు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఆమదాలవలస ఫిబ్రవరి 03**: కొత్తూరు మండలంలోని నేరడి గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ కుటుంబానికి ఆమదాలవలస శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 2.20 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యానికి గురై వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న శ్రావణ్ కుమార్ కు ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జించగా నేడు (జవీ=ఖీ) ద్వారా వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన .2,20 లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కూన రవికుమార్ అందించారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ప్రభుత్వ సహాయ పథకాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా తమ వంతు కృషి కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ హామీ ఇచ్చారు. జవీ=ఖీ సహాయం అందడంతో శ్రవణ్ కుమార్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రవికుమార్ కు మరియు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాస్వామ్యమ లేక రాక్షస పాలన...!



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 3:** రాష్ట్రంలో వైసిపి నేతలపై దాడుల వెనుక కూటమి ప్రభుత్వం నేతల సహకారంతోనే రౌడీ మూకలు దాడులు చేస్తున్నారని వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు అన్నారు. మంగళవారం అప్పారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇటీవల వైయస్సార్ నేతలు అంబటి రాంబాబు అరెస్ట్, జోగి రమేష్ ఇంటిపై దాడులు వెనుక కూటమి ప్రభుత్వం హస్తం ఉందని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక గిరిజనులకు ఎటువంటి పథకాలు అందించకుండా మోసం చేస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా తీర్పు వైసిపి పార్టీ వైపు ఉందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గోవర్ధనగిరి,వైసీపీ పార్టీ మండల ఉపాధ్యక్షులు నర్సి కృష్ణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రేగేటి ముసిలి నాయుడు, మండల కార్యదర్శి పెట్ల గాంధీ, సురబోయిన సత్యారావు, ఉల్లి రామ్మూర్తి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాశీ ల్దార్ ను కలిసిన వైసిపి నేతలు



**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 3 :** నూతన తాశీ ల్దార్ పి. మురళి బాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల వైసీపీ నేతలు. కొయ్యూరు తాసిల్దార్ గా సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించిన మురళి బాబును మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు భూ సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు,రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీ గోవర్ధనగిరి, పార్టీ ఉపాధ్యక్షులు నర్సి కృష్ణ, గాంధీ, సత్య రావు, ఉల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల కంటికి.. ప్రభుత్వ రక్ష -ఎమ్మెల్యే గొండు శంకర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్. శ్రీకాకుళం, ఫిబ్రవరి 03 :** పాఠశాల విద్యార్థులు చిన్న వయసులోనే కంటి సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని, దృష్టి లోపాలను ఆదిలోనే గుర్తిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన కంటి పరీక్షల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ఉండాలంటే కంటి చూపు ప్రధానమని, ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత వైద్య సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 'విద్యార్థులను చేర్పించండి - వారి తలరాతలు మార్చండి' అనే గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమ వివరాలను జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ ఎస్. పుష్పలత వెల్లడించారు. జిల్లాలోని 30 మండలాల్లో గల 855 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1.08 లక్షల మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. 18 ప్రత్యేక బృందాల ద్వారా నిర్వహించిన ఈ పరీక్షల్లో 5,595 మందికి దృష్టి లోపాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ ప్రక్రియలో 1,082 మంది ఉపాధ్యాయులకు ముందస్తుగా శిక్షణ ఇవ్వడం వల్ల క్షేత్రస్థాయిలో పరీక్షలు వేగంగా సాగాయని వివరించారు.

దృష్టి లోపాలు ఉన్నట్లు తేలిన 5,550 మంది విద్యార్థులకు ఈ నెలాఖరులోగా ఉచితంగా నాణ్యమైన కళ్లద్దాలను పంపిణీ చేస్తామని జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత తెలిపారు. తీవ్ర సమస్యలు ఉండి శస్త్రచికిత్స అవసరమైన 11 మంది విద్యార్థులకు 'ఎన్టీఆర్ వైద్య సేవ' ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం.ఈ.ఓలు ఎన్. కృష్ణ, సుజాత, అర్బన్ మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, ప్రధానోపాధ్యాయులు డి.ఎస్.వి. భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మన్యం ప్రజాగాయకుడు డాక్టర్ దుడ్డు లక్ష్మయ్య (సత్యనారాయణ ) కేసు కొట్టేసిన జిల్లా కోర్ట్

**మూడేళ్ల పోరాటంలో మన్యం ప్రజా గాయకుడికి న్యాయం**

**పాడేరు,పెన్ పవర్,ఫిబ్రవరి 3:**పాడేరు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ సమస్యలపై పాట రూపంలో ప్రజా సమస్యలను బాహ్య ప్రపంచానికి తెలియజేసి,రోడ్డు ఆక్రమణదారుల్లో గుబులు పుట్టించిన మన్యం ప్రజా గాయకుడు డాక్టర్ దుడ్డు లక్ష్మయ్య( సత్యనారాయణ) పై నమోదైన కేసులను పాడేరు జిల్లా కోర్టు గురువారం కొట్టివేసింది. మూడేళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం అనంతరం గాయకుడికి న్యాయం లభించింది.పాడేరు మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ కష్టాలపై గాయకుడు పాట పాడటాన్ని జీర్ణించుకోలేని కొంతమంది స్వార్థపరులు పోలీసులతో కుమ్మక్కై, కార్ పార్కింగ్ విషయంలో రెండుసార్లు అక్రమంగా అరెస్ట్ చేయించిన విషయం అప్పట్లో కలకలం రేపింది. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం జరిగిన ఘర్షణలో భాగంగా అప్పటి ఎస్సై లక్ష్మణ్‌తో స్వల్ప తోపులాట జరిగినట్లు చూపిస్తూ, యూనిఫాం ధరించిన పోలీసుపై చేయి చేసుకున్నాడని, స్టేషన్‌పై దాడి చేశాడని, విధులకు ఆటంకం కల్పించాడని పలు కేసులు నమోదు చేశారు. అదే రోజు గాయకుడిపై పాడేరు పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ కూడా ఓపెన్ చేసినట్లు సమాచారం. అయితే ఆ రోజు ఎస్సైకి క్షమాపణ చెప్పితే కేసులు ఉండేవి కాదని, తాను తప్పు చేయనప్పుడు తల వంచేది లేదని గాయకుడు స్పష్టం చేశారు. మూడేళ్లుగా ఎన్నో ఆర్థిక, మానసిక కష్టాలు ఎదుర్కొంటూ కోర్టుకు హాజరయ్యానని తెలిపారు.కోర్టు తీర్పు అనంతరం ఆయన మాట్లాడుతూ, మన్యం బిడ్డలపై అక్రమ కేసులు ఆపాలని డిమాండ్ చేశారు. కడుపు కాలి బాధలు చెప్పుకునేందుకు రోడ్లపై ధర్నాలు చేసే నిరుపేద గిరిజనులపై కేసులు పెట్టడం సరికాదన్నారు. కనీసం కోర్టుకు హాజరయ్యేందుకు కూడా డబ్బులు లేని జీవితాలపై పోలీసుల పెత్తనం అన్యాయమని వ్యాఖ్యానించారు.అక్రమ కేసులతో ఉద్యమాలను ఆపలేరని, తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు తన మాట, పాట ఆగదని స్పష్టం చేశారు. తప్పును నిర్భయంగా ప్రశ్నించడంలో ఎప్పటికీ వెనకడుగు వేయనని ఆయన తేల్చిచెప్పారు.




## ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

- సిఐటియు మండల కార్యదర్శి ఎస్. సూరిబాబు పిలుపు

**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 3 :** ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు నేత ఎస్ సూరిబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో సమావేశమై ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ... కార్పొరేటర్ తోనే లేబర్ కోర్సును అమల్లో తేవడం వల్ల కార్మిక వర్గాన్ని మరింత దోచుకోవడానికినని,ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని వారి విధానం అని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా పోరాడాలని, అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ ను సంయుక్త కిషన్ మోర్చా (520 )సంఘాలు ఫిబ్రవరి 12న సమ్మెకు పిలుపునిచ్చారని కనుక మీరందరూ కలిసి ఈ సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# మధ్యవర్తుల ఆటకట్ట





- సూపర్‌బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆకస్మిక తనిఖీ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 03 :**సూపర్‌బజార్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళ వారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కా ర్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రి యలు, పత్రాల పరిశీలన, స్టాంప్ డ్యూటీ వసూ లు విధానాలను ఆయన సమగ్రంగా పరిశీలిం చారు. ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకు న్నారు.ప్రభుత్వ, ప్రైవేటు భూముల రిజిస్ట్రేష న్‌లో అనుసరిస్తున్న విధానాలు, నిబంధనలు, అమలవుతున్న ప్రక్రియలపై కలెక్టర్ కూలంక షంగా విచారణ చేశారు. సేవలందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా పారదర్శకంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ప్రతి దరఖా స్తుదారుడికి సమానంగా సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు.రికార్డుల నిర్వహణ లో లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని, సిబ్బంది హాజరు, పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వేచి ఉన్న పౌరులతో మాట్లాడి, సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర, సబ్‌రిజి స్ట్రార్ కనకరత్నం తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం పేరును మార్చటం సరికాదు.

కురుపాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, అడ్డాకుల చిన్నారావు.




**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 03.పెన్ పవర్.** కేంద్రంలో గల బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి,విబి-జి రాంజీ పేరున కొత్త చట్టాన్ని తీసుకురావడంవెనుక బిజెపి పెద్దలు ప్రధాని నరేంద్ర మోడీ,అమిత్ షా,నడ్డా కుట్ర పూరిత ఆలోచనలకు ప్రతిరూపం అంటూ కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు మంగళవారం నాడు పత్రికా సమావేశంలో ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆల్ ఇండియా కాంగ్రెస్-ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల సంయుక్త పిలుపుమేరకు కురుపాం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన"ఎంజీనరేగా"పరిరక్షణ పోరాటంలో భాగంగా గిరి శిఖర గ్రామమైన చాపరాయి జంగిడిభద్రలో పార్టీ శ్రేణులు పై కార్యక్రమాన్ని ఉపాధి హామీ గిరిజన వేతనదారులతో కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ.మహాత్మా గాంధీ పేరును తొలగించి, జి రామ్ జి పేరును చేర్చటం సరికాదన్నారు.నిరుపేదలైన రైతు కూలీలు,కార్మికులు,మహిళలకు ఉపాధి నిచ్చే పై పథకపు పేరును మార్పుచేయడమే గాక ఇందుకు కేంద్రప్రభుత్వమే నూటికి 100% నిధులను సమకూర్చ వలసి యుండగా60%,40%నిధుల పేరిట రాష్ట్ర ప్రభుత్వాల పై భారం పెట్టనుందని,దీనితో మునుపటి వలే ఉపాధి హామీ పనులు చేపట్టలేరని తద్వారా అందరికి కావాలిసిన పనులు లభించక,గిరిశిఖర గ్రామీణ ప్రాంతాల్లోంచి వలసలు పోవటం తప్పవన్నారు.వ్యవసాయ కూలీలు,కార్మికులు,సన్న -చిన్న కారు రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఎంజీ నరేగా,పథకాన్ని యదావిధిగా కొనసాగించాలని ఇందుకు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా పోరాడుతుందని చిన్నారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోలక జయరాం,కురుపాం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల ఫ్రాన్సిస్,మరియు నియోజకవర్గం పార్టీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి పాలక సంపత్ కుమార్,గుమ్మలక్ష్మీపురం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మండంగి హరీష్,పార్టీ ముఖ్య కార్యకర్తలు బిడ్డిక శ్రీధర్,పత్తిక లక్ష్మణరావు,మూటక అజయ్,తోయక ప్రవీణ్ తదితరులు పాల్గున్నారు.

## అంతర్రాష్ట్ర యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రియాంక

- మర్రిపాలెం కళాశాల విద్యార్థినికి అభినందనలు




**కొయ్యూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 3:** మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో చదువుతున్న వెచ్చంగి ప్రియాంక అంతర్రాష్ట్ర యూనివర్సిటీ పోటీల్లో పాల్గొననుంది. మంగళవారం ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కర్రీ సుధా, వైస్ ప్రిన్సిపాల్ వి కే టి మహాలక్ష్మి మాట్లాడుతూ... మా కళాశాల విద్యార్థిని వెచ్చంగి ప్రియాంక యూనివర్సిటీ జట్టు తరుపున 6 7 తేదీలలో ముంబై సంత్ గార్డియో అమరావతి యూనివర్సిటీలో జరుగుతున్న సాఫ్ట్బాల్ పోటీల్లో విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

## అంబటిని రంగా తో పోల్చడం దిగజారుడు

రాజకీయాలకు పరాకాష్ట: ఎం.వి. ప్రణవ్ గోపాల్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 03 :**వంగవీటి రంగా వంటి మహా నాయకుడితో అం బటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన మంగళ వారం ఒక ప్రెస్ ప్రకటన విడుదల చేశారు. పేదల కోసం ప్రాణాలు అర్పించిన వంగవీటి రంగా స్థా యికి అంబటిని తీసుకురావడం వైసీపీ నాయ కుల దిగజారుడు రాజకీయాలకి నిదర్శనమని వ్యాఖ్యానించారు.మహిళలపై అనుచిత వ్యా ఖ్యలు చేసిన వ్యక్తిని రంగా వంటి ప్రజానాయకు డితో పోల్చడం అవమానకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వంగవీటి రంగా పేరు పలకడానికి కూడా అర్హత లేని వ్యక్తిని ఆయ నతో సరిపోల్చడం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు.

కాపులపై దాడులంటూ కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ కావాలనే ప్రయత్నాలు చే స్తోందని ఆరోపించారు. వంగవీటి రంగా, ముద్ర గడ వంటి మహానాయకుల పేర్లను రాజకీయ ప్రయోజనాల కోసం వాడటం సరికాదని స్పష్టం చేశారు.హింస, దాడులు వైసీపీ పాలనకు గుర్తులుగా మారాయని విమర్శించారు. తిరు పతి లడ్డూ అంశంలో నిజాలు వెలుగులోకి వస్తుండటంతో వాటిని ఎదుర్కోలేక కులాల ప్రస్తావనను తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు.

గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు భయం, అసహనంతో చేసిన ఆరోపణలేనని పేర్కొన్న ప్రణవ్ గోపాల్, వైసీపీ తన రాజకీయ పంథాను మార్చుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# గూడెం కొత్తవీధి మండలంలో బీజేపీ నాయకుల పర్యటన

**గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వినతులు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 3:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని పలు గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా గూడెం, తోకచిలుక, ఈతారోబ్బలు, మల్లికార్జున గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

గ్రామాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు కాకురు శేఖర్ నాయకులకు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రహదారులు, తాగునీరు, పాఠశాలలు, వైద్య విద్య రంగాలకు భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మెరుగైన వైద్య, విద్యా సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అయితే మండలంలోని కొన్ని మారుమూల గ్రామాలు ఇంకా అభివృద్ధి బాట పట్టకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. అలాంటి గ్రామాలను ప్రత్యేకంగా పర్యవేక్షించి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణాభివృద్ధిని సరైన మార్గంలో నడిపించగలిగేది భారతీయ జనతా పార్టీ నాయకులే అని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కుడుముల వెంకటరమణ, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు లకే అబ్బాయి దొర, జిల్లా మన్కీబాత్ కన్వీనర్ చల్లా రామకృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కదుల్ల శ్రీనివాస్, జిల్లా ఐటీ కన్వీనర్ పండా ఈశ్వరరావు, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాసపాటి రాజు, మైనారిటీ మోర్చా జిల్లా కార్యదర్శి గెమ్మెల త్రినాద్, ఎం. రామ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## లేబర్ కోడ్స్ ను తిప్పికొడదాం-సిఐటియు.



**అరకులోయ పెన్ పవర్ 3:**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను తిప్పికొడదామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు తెలిపారు మంగళవారం అరకు వేలి లో ఏపీ టూరిజం మయూరి రిసార్ట్ వద్ద టూరిజం కార్పొరేషన్ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ రద్దుకై ఫిబ్రవరి 12న సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులందరూ సమ్మెలో పాల్గొవాలని తెలిపారు. టూరిజం కార్పొరేషన్ లో కోట్లాది రూపాయలు ఆదాయాలు వస్తున్న కార్మికులకు వేతనాలు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ధరలు పెరుగుతున్న వేతనాలు పెరగడం లేదని అన్నారు. భవిష్యత్తులో లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిస బతుకులు బతకాల్సి వస్తుందని తెలిపారు కేవలం ప్రైవేట్ కార్పొరేట్లు లాభాల కోసమే కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్డీఏ కూటమి ఈ లేబర్ చట్టాల్లో మార్పులు తీసుకొచ్చిందని తెలిపారు. కోడ్స్ లో కార్మికులకు నష్టం యజమానులకు లాభాలు వచ్చే విధంగా ఉన్నాయని తెలిపారు. సమ్మె చేసే హక్కు యూనియన్ పెట్టుకునే హక్కు వంటి కోల్పోతామని తెలిపారు. భవిష్యత్తులో పర్మినెంట్ అనే పదాన్ని పాలకులు తీసేస్తారని అంత కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పేరుతో శ్రమని దోచేస్తారని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేదని కేవలం కార్పొరేట్లకి మేలు చేసే విధంగా బడ్జెట్లో ఉందని అన్నారు పేదలకు ఉపయోగపడే విధంగా లేవని తెలిపారు. ఫిబ్రవరి 12 జరిగే సమ్మెలు టూరిజం కార్మికులందరూ పాల్గొనేందుకు సిద్ధం కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు బాబురావు, వనాది, అంజలి రావు, ధర్మ, జాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనా అంశాలపై పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమీక్ష

- పలు కీలక అంశాలపై ఎంపీడీఓ ఆదేశాలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 3:** గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ఎంపీడీవో బిహెచ్వి రమణ బాబు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాభివృద్ధి అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ఆదిశేవా కేంద్రాలకు సంబంధించి లాంగిట్యూడ్, లాటిట్యూడ్ వివరాలను వెంటనే అప్డేట్ చేయాలని సూచించారు. అలాగే పి4 సర్వేకు సంబంధించి బంగారు కుటుంబాలను మార్గదర్శులకు అనుసంధానం చేసి అప్డేట్ చేయాలన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన వాలంటీర్లు, లెర్నర్ల వివరాలను కూడా నమోదు చేయాలని ఆదేశించారు. ఐవిఆర్ఎస్ కాల్స్‌కు సంబంధించి అన్ని ప్రభుత్వ కార్యక్రమాలపై దండోరా వేయించి, అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యుఎఫ్ఎస్ సర్వేను ప్రతిరోజూ అప్డేట్ చేయాలని, సచివాలయ సిబ్బంది హాజరు వివరాలను సకాలంలో నమోదు చేయాలని స్పష్టం చేశారు. గ్రామ సచివాలయ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, హౌసింగ్‌కు సంబంధించిన పనులను నిర్దిష్ట కాలవ్యవధిలో ముగించాలని ఆదేశించారు. ఎస్ డబ్ల్యూపిసి షెడ్ల మరమ్మతు పనులను పూర్తి చేయడంతో పాటు, హౌస్ టాక్స్ వసూలును యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను తక్షణమే రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలపై అమలు తప్పనిసరిగా చేయాలని ఎంపీడీఓ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వి జగదీష్, ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారి ఇమ్మానియేల్, అన్ని పంచాయితీల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభంలో వైఎస్సార్సీపీ గ్రామ కమిటీలపై సమీక్ష





**డిజిటలైజేషన్ పనులను పరిశీలించిన సిరి సహస్ర సిరమ్మ**

**పద్మనాభం, పెన్ పవర్, ఫిబ్రవరి 03 :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరిం త బలోపేతం చేయడమే లక్ష్యంగా చేపట్టిన కమిటీ నియామకాలు, డిజిటలైజేషన్ ప్రక్రియపై మంగళవారం పద్మనాభం మండల వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వ హించిన ఈ సమావేశానికి ఉమ్మడి విజయనగ రం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుమార్తె, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) హాజరై గ్రామస్థాయి కమిటీల నియామక విధానం, కార్యకర్తల వివరాల డిజిట లైజేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ, పార్టీ బలోపేతంలో గ్రామ కమిటీలు కీలక పాత్ర పోషి స్తాయని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేయడం ద్వారా పార్టీ యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పద్మనాభం మండల ఎంపీపీ కంటుభుక్త రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యుడిగా తోట వాసు నియామకం



**చిన్న శ్రీను, సిరమ్మకు కృతజ్ఞతలు తెలిపిన తోట వాసు**

**బిమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 03 :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా జిల్లా యువజన విభాగం కార్యవర్గ స భ్యుడిగా తోట వాసును నియమించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మరి యు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా తోట వాసు స్పందిస్తూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన రాజకీయ ప్రస్థానంలో నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న చిన్న శ్రీను సోల్జర్స్ అ ధ్యక్షురాలు సిరమ్మ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మర్యాదపూర్వక కలయిక -- ఘన సత్కారం

మంగళవారం ధర్మపురిలోని నివాసంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అల్లు అవినాష్ తో కలిసి తోట వాసు, జిల్లా అధ్యక్షులు చిన్న శ్రీను గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూల బొకే అంద జేసి కృతజ్ఞత పూర్వకంగా సత్కరించారు.

అదేవిధంగా, పార్టీ బాధ్యతల్లో తనకు ప్రోత్సా హం అందించినందుకు సిరమ్మ ని కూడా అల్లు అవినాష్, యువజన విభాగం కార్యకర్తలు మరియు చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

జిల్లాలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని, యువతను సంఘటితం చేసి పార్టీ లక్ష్యాల సాధనకు కృషి చేస్తానని తోట వాసు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## లకవరపు పేటలో ఘనంగా రాజుల బాబు పండగ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 3:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం లకవరపు పేట గ్రామంలో అడవి రాజుల బాబు పండగను ఘనంగా నిర్వహించినట్లు స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, గ్రామస్తులు అందరూ ఐక్యంగా పాల్గొని పండగను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారని పేర్కొన్నారు. గ్రామమంతా పండగ వాతావరణంతో సందడిగా మారిందన్నారు. రాజుల బాబు పండగ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే



విధంగా నిర్వహించడం ఆనందంగా ఉందని, ఇలాంటి పండగలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని సర్పంచ్ తెలిపారు.

# గొరడ గ్రామంలో విషాదం.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 03, పెన్ పవర్.**మండలంలో గల గొరడ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తాడంగి వెంకటేశ్వరరావు(చంటి)36 అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన వివరాల మేరకు. వెంకటేశ్వరరావు ఒడిశా రాష్ట్రంలో రాయగడ బ్రాంచ్ కెనరా బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు, వెంకటేశ్వరరావు(చంటి)కు భార్య ఎనిమిది నెలల చిన్నారి ఉన్నారు. ఆయనకు అనారోగ్యంతో వారం రోజుల క్రితం శ్రీకాకుళం మెడికవర్ ఆసుపత్రిలో కుటుంబీకులు వైద్య నిమిత్తం చేర్చామని అయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం నాడు సాయంత్రం మృతి చెందినట్టు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారని తెలిపారు. దహన సంస్కారం చేసేందుకు తమ స్వగ్రామానికి తీసుకు వచ్చామని బంధువులు తెలిపారు. యువకుని మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకొన్నాయి.

## కొరమండల్ సౌజన్యంతో 10వ తరగతి విద్యార్థులకు ప్రిపరేషన్ మెటీరియల్ పంపిణీ



**ములగాడ, పెన్ పవర్, ఫిబ్రవరి 03 :**జీవీఎంసీ 61వ వార్డు పరిధిలోని మల్కాపురం ప్రభుత్వ హైస్కూల్లో రాబోయే 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అరుణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చదువులో ఏకాగ్రత పెంచుకునే విధానాలపై సూచనలు అందజేశారు. అలాగే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు అధ్యక్షులు మజ్జి సోమేష్, వార్డు మహిళా అధ్య క్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి హాజరయ్యారు. కొర మండల్ యాజమాన్యం సౌజన్యంతో 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన ప్రిపరేషన్ మెటీరియల్ బుక్స్‌ను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కూటమి నాయకులు తదితరు లు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## దుచ్చరపాలెంలో ధనుర్విద్య సందడి

- రాజుల బాబు పండగ సందర్భంగా పోటీలు





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 3:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ దుచ్చరపాలెం గ్రామంలో రాజుల బాబు పండగను స్మరిస్తూ ఏర్పాటు చేసిన విలువిద్య పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో మొత్తం 30 మంది క్రీడాకారులు పాల్గొనగా, ముగ్గురు విజేతలుగా నిలిచారు. పోటీల్లో మొదటి బహుమతిని సాగిన నారాయణ పడాల్ కైవసం చేసుకున్నారు. ఆయనకు ఎస్వీసీబీ మెమొంటోతో పాటు రూ. 5,000 నగదును అందజేశారు. రెండో బహుమతి విజేతగా సాగిన లక్ష్మణ్ నిలిచారు. ఆయనకు ఎస్వీసీబీ మెమొంటోతో పాటు రూ. 3,000 నగదు బహూకరించారు. మూడో బహుమతి గెమ్మెల చిన్నారావుకు దక్కగా, ఆయనకు రూ. 2,000 నగదు బహుమతిని అందజేశారు. విలువిద్య పోటీల్లో గెలుపొందిన వారికి రింతాడ మాజీ సర్పంచ్ సాగిన వీరన్న పడాల్, సాగిన పుష్ప కుమారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, వార్డు మెంబెర్ సభ్యుడు సాగిన జోగి పడాల్, పీసా కమిటీ అధ్యక్షుడు భీమేశ్వర పడాల్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు, కోయం బాలరాజు, రఘువంశి, బ్రహ్మాజీ పడాల్, గబులంగి గణేష్, పాంగి శ్రీను, గ్రామస్తులు వంతల గోపి, లైకాన్, చిన్నలదొర, బంగారాజు, పాంగి రాంబాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంటి పన్ను తప్పనిసరిగా చెల్లించాలి.ఎంపీడీవో శ్రీనివాసరావు.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 03 పెన్ పవర్.** మండల కేంద్రంలో గల ఎల్విన్ పేట గ్రామంలో మంగళవారం నాడు ఎంపీడీవో శ్రీనివాసరావు,తమ సిబ్బందితో కలసి ఇంటి పన్ను బకాయిలను వసూలు చేశారు.ఈ మేరకు ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.ఇంటి పన్ను తప్పనిసరిగా ఇంటి యజమాని చొరవ తీసుకొని చెల్లించాలి.లేనియెడల చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సూచించారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నాగరాజు,డి.ఎ.దివ్య,ఇతర సిబ్బంది ఉన్నారు.

## కాఫీ తోటలు నష్టం...
## నేషనల్ హైవే అథారిటీపై రైతుల తీవ్ర ఆగ్రహం

నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 3:** గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ పరిధిలోని చిన్న కాట్రగడ్డ నుంచి రంపుల మీదుగా వేసిన నేషనల్ హైవే నిర్మాణం కారణంగా పలు కాఫీ తోటలు నష్టం పాలయ్యాయి. దీంతో రంపుల, కాట్రగడ్డ గ్రామస్తులు నష్టపోయిన కాఫీ తోటలకు నేషనల్ హైవే అథారిటీ వారు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.గత మూడు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పి.ఓ, ఇతర ఉన్నతాధికారులకు మరియు నేషనల్ హైవే అధికారులకు పలు రకాల విజ్ఞప్తులు పంపినా, ఇప్పటివరకు ఏ నిర్ణయాన్నీ తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "నేషనల్ హైవే నిర్మాణం వల్ల మాకు ఎలాంటి పరిహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం బాధాకరం" అని వారు తెలిపారు.రైతులు మాట్లాడుతూ, "కాఫీ తోటలు కోల్పోవడం వల్ల మా జీవనోపాధి దెబ్బతిన్నది. తక్షణమే నష్టపోయిన తోటలకు బదులుగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నష్టపరిహారం చెల్లించకపోతే తదుపరి చర్యలుగా ధర్నాలు, రోకోలు చేపట్టి శాంతియుతంగా తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాఫీ తోటలను కోల్పోయిన రైతులు వసుపరి తిమోతి, విరోజీ త్రిమూర్తులు, వసుపరి ప్రసాద్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.రైతుల ఆవేదన తీరకుండా, నేషనల్ హైవే అథారిటీ వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, లేకపోతే గ్రామస్తులు ఆందోళనలకు దిగనున్నట్లు వారు స్పష్టం చేశారు.

## నేడే సంపూర్ణ అభియాన్ 2.0 కార్యక్రమం




**వై రామవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 3:** నీతి అయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద వై.రామవరం మండలంలో సంపూర్ణ అభియాన్ 2.0 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని ప్రజలకు ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, సామాజిక సంక్షేమం, మౌలిక వసతులు వంటి ముఖ్యమైన రంగాలలో సంపూర్ణ అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో ప్రారంభమైన అస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ ద్వారా వెనుకబడిన బ్లాక్ లను అభివృద్ధి దిశగా తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. దీనిలోని భాగంగా అమలులోనికి వచ్చిన సంపూర్ణ అభియాన్ 2.0 ద్వారా ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఫీల్డ్ వర్కర్లు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

## రోడ్ కం రైల్వే బ్రిడ్జిపై జరిగిన ప్రమాదంలో ముగ్గురు మృతి

మృతుల్లో జబర్దస్త్ కళాకారుడు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 3:**స్థానిక రోడ్ కం రైల్వే బ్రిడ్జిపై సోమవారం అర్థరాత్రి ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడ అక్కడే మృతి చెందారు. మృతుల్లో జబర్దస్త్ కళాకారుడు ఆనాపు లక్ష్మీనారాయణ (బాబి) ఉన్నాడు. అమలాపురం మాజీ ఎంపీ జి వి హర్ష కుమార్ వద్ద డ్రైవర్ గా పనిచేసే ఇతను జబర్దస్త్ శ్రీదేవి డ్రామా కంపెనీ లో అవకాశాలు రావడంతో గుర్తింపు పొందారు. ఈ ప్రమాదంలో ఇతనుతోపాటు కొవ్వూరు కి చెందిన అక్షయ్ కుమార్ (25) సునీల్ అనే యువకులు ఉన్నారు. వీరు కొవ్వూరు నుండి రాజమండ్రి కి సినిమా చూడడానికి వస్తుండగా రాంగ్ రూట్లో వచ్చిన మరో బైక్ వీరి బైక్ నిడీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ మొల్లేటి
## సాంబశివకు జ్యోతుల నవీన్ పరామర్శ

**కిర్లంపూడి, పెన్ పవర్ ఫిబ్రవరి 03:** జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రమాణస్వీకార మహోత్సవానికి జగ్గంపేట నియోజకవర్గం నుండి కాకినాడకు వేలాది మంది నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీగా తరలివెళ్లిన సందర్భంగా ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన కిర్లంపూడి మండల టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ మొల్లేటి సాంబశివ, రాపేటి చిరంజీవి బైక్ ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మంగళవారం జగపతినగరంలోని వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పి, పార్టీ ఎల్లప్పుడూ వారి వెంటే ఉంటుందని భరోసా ఇచ్చారు.దఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ,కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చినబాబు, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చదరం చంటిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను, టీడీపీ నాయకులు తూముకుమార్, గుడాల రాంబాబు, కాళ్ల వెంకటేష్, కిర్లంపూడి గ్రామ టీడీపీ అధ్యక్షులు మద్దాల మణికంఠ స్వామి, కిర్లంపూడి గ్రామ తెలుగు యువత అధ్యక్షులు దాడి బాబి తదితరులు పాల్గొన్నారు.

# తుప్పు పట్టిన వాహనాలతో ప్రజలకు తిప్పలు





- ఆరిలోవ పాత పోలీస్ స్టేషన్ లో కుప్పలుగా పట్టుబడి తుప్పు పట్టిన వాహనాలు
- మూడు సచివాలయాలు
- సామాజిక భవనం ఉన్నది ఇక్కడే
- పలు కేసులలో పట్టుబడి తుక్కుగా మారుతున్న విలువైన కార్లు ద్విచక్ర వాహనాలు
- పిల్లల పార్కు జిమ్ పరికరాలు ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఫిబ్రవరి 3,:**తూర్పు నియోజకవర్గం 12 వ వార్డు ఆరిలోవ పాత పోలీస్ స్టేషన్ ఒకప్పుడు తుఫాన్ షెల్టర్ పిలవబడే భవనం,త్రీ టౌన్ పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు చేసిన అనంతరం ఆరిలోవ పోలీస్ స్టేషన్ గా జనాభా ప్రాతిపదికన ఏర్పాటు అయిన ఈ పోలీస్ స్టేషన్ ఆధునిక అంగులతో విమ్స్ హాస్పిటల్ ప్రాంగణములకు తరలించడం ఇదిలా ఉండగా ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులు పై పట్టుబడిన వాహనాలు భారీ వాహనాలు కార్లు ద్విచక్ర వాహనాలు ఏళ్ల తరబడి స్టేషన్ పరిధిలో తుప్పలు పట్టి తుప్పుపట్టి నిరుపయోగంగా ఉన్నాయి.ఈ ప్రాంతంలో ఒకప్పుడు సామాజిక భవనం, పిల్లల పార్కు ఆటస్థలం గా వ్యాయామ పరికరాలతో నిండి ఉండేది. ఆరిలోవ పోలీస్ స్టేషన్ ఏర్పడిన అనంతరం పార్కు స్థలం కాస్త వివిధ కారణాలతో పట్టుబడిన వాహనాలు నిలిపే స్థలంగా మారిపోయింది. ఇదే ప్రాంతంలో సచివాలయాలు 1,2 21,ఉన్నవి. వివిధ కారణాలతో సచివాలయాలకు వచ్చే ప్రజలకు తుప్పు పట్టిన వాహనతో వృద్ధులు పిల్లలు దివ్యాంగుల రాకపోకులకు వాహనాలు అడ్డంకిగా ఉన్నాయని,సచివాలయ ఉద్యోగులు వాహనాలు నిలిపేందుకు స్థలం కూడా లేదని,వాహనాలు తరలించి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి సచివాలకు వచ్చే ప్రజలు కూర్చునేందుకు రాకపోకులకు వీలుగా బెంచీలు పిల్లలకు ఆట పరికరాలు, జిమ్ పరికరాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు నాయకులను అధికారులను కోరుతున్నారు. ఎంపీ నిధులతో నిర్మించిన సామాజిక భవనం ప్రజలకు అందుబాటులోకి తెచ్చి పరిసరాలను పరిశుభ్రపరచాలని పోలీస్ ఉన్నతాధికారులను, జీవీఎంసీ కమిషనర్, ప్రజాప్రతినిధులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.





రహదారి సౌకర్యాలు లేని సచివాలయాలు

## ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ ఇండస్ట్రియల్ విజిట్‌కు దువ్వాడ విజ్ఞాన్ విద్యార్థులు






**గాజువాక ,పెన్ పవర్,ఫిబ్రవరి 02:**విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన టెక్నాలజీ ఆటోనమస్, దువ్వాడలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ -- సైబర్ సెక్యూరిటీ విభాగానికి చెందిన తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్, విశాఖపట్నానికి ఒక ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించింది. ఈ సందర్శన ద్వారా విద్యార్థులకు ఆధునిక పారిశ్రామిక విధానాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా మెడికల్ టెక్నాలజీ మరియు సైబర్ సెక్యూరిటీ సమన్వయంపై ప్రాయోగిక అవగాహన కల్పించటం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ సందర్శనలో 80 మంది విద్యార్థులు పాల్గొని, ఆధునిక పారిశ్రామిక సౌకర్యాలు, మెడ్‌టెక్ సాంకేతికత మరియు సురక్షిత డిజిటల్ వ్యవస్థల వాస్తవ వినియోగాన్ని అనుభవించగా, పరిశ్రమ నిపుణులతో చర్చలు విద్యార్థుల అకడమిక్ జ్ఞానాన్ని పరిశ్రమ అవసరాల వెంటనడిపించడంలో సహాయపడ్డాయి. ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ భారతదేశంలో అతిపెద్ద సమగ్ర వైద్య సాంకేతిక తయారీ కేంద్రం. ఇది దేశీయ వైద్య పరికరాల తయారీ, ఆవిష్కరణలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి కోసం స్టార్టప్‌లు, పరిశ్రమలకు ఆధునిక సదుపాయాలు అందిస్తుంది. ఎఎంటిజెడ్ దేశపు మెడ్‌టెక్ రంగంలో ఆత్మనిర్భరత మరియు బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తోంది.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూధన రావు, మరియు సీఎస్ఈ--సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డా. కె. రోహిత్ కుమార్లు, ఈ పారిశ్రామిక సందర్శనను సఫలీకృతం చేసినందుకు మరియు విద్యార్థులకు విలువైన సాంకేతిక అవగాహన అందించినందుకు ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ అధికారులకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్నవరం వాగు బ్రిడ్జి పనులకు శ్రీకారం చుట్టారు.

**వి.ఆర్.పురం పెవ్.పవర్.పిబ్రవరి.3:**మండలంలోని అన్నవరం బ్రిడ్జి లేకపోవడంతో 42 గ్రామాల ప్రజలు వాహనదారులు నానాఇబ్బందులు పడుతూ అదే వాగురహదారి ద్వారాప్రయాణంచేసే వారు.రేఖపల్లివెలుగు కార్యలయంవద్ద ఇటీవలజరి గినప్రజాదర్బార్,కార్యక్రమానికి వచ్చినరంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యేమిర్యాల శిరీష,దేవి,కుటిడిపి పార్టీమండలనాయకులు మండలప్రజలు అన్నవరం బ్రిడ్జిగురించి,తెలియజేయడం జరిగింది.ఈవిషయం తెలుసుకున్న రంపచోడవరంఎమ్మెల్యేమిర్యాల శిరీష, దేవి,చొరవతో సుమారు కోటి రూపాయలవ్యయంతో అన్నవరం బ్రిడ్జిపనులకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులుఆధ్వర్యంలో శ్రీకారంచుట్టారు.అన్నవరం బ్రిడ్జికోటిరూపాయల వ్యయంతోమంజూరు చేయించి నందుకు మండలప్రజలుతరుపున టిడిపిపార్టీ మండల నాయకులు రంపచోడవరంఎమ్మెల్యేమిర్యాల శిరీష,దేవికు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి,టీడీపీ సీని యర్,నాయకులు బొర్రా నరసింహా రావు, రంపచోడవ రంనియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధు, వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరకాసూ ర్యప్రకాష్,రావు,మాజీ సొసైటీ చైర్మన్,ముత్యాల చంద్ర శేఖర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు సవలంరాజేంద్రప్రసాద్,ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గోలి సత్తిబాబు,నాయ కులు మామిడి రాజు,పెడపెట్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.



## అత్తిలి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గీతాబాయి

**అత్తిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 03 :**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతాబాయి మంగళవారం అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఎంఎల్‌హెచ్పీలు , ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పీహెచ్‌సీలోనే డెలివరీ కేసులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీ నుంచి రిఫర్ చేసే కేసులను తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రమే తరలించాలని స్పష్టం చేశారు.ఎన్‌సీడీ మరియు సీడీ సర్వేలను కచ్చితంగా, సమగ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీలో ఓపీకి వచ్చే ప్రతి రోగికి ఆభా ఐడీ సృష్టించబడుతోందా లేదా అన్న అంశంపై ఆరా తీశారు.మధుమేహం (షుగర్), రక్తపోటు (బీపీ) ఉన్న రోగులకు క్రమం తప్పకుండా మందులు అందుతున్నాయా, వారు మందులు సక్రమంగా తీసుకుంటున్నారా అనే విషయాలను కూడా రోగులను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం తగదని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ఫీల్డ్ స్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని డా. గీతాబాయి సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నాగరాజు, హెచ్ ఈ ప్రమీల దేవి ,హెచ్.వి అమ్మాజీ, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# జడేరులో బాల్య వివాహ ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమం



**గంగవరం, పెన్ పవర్,ఫిబ్రవరి 3 :**గంగవరం మండలం జడేరులో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ కే. కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం--2006 నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండని బాలికలు, 21 సంవత్సరాలు నిండని బాలురు వివాహం చేసుకోవడం చట్టవిరుద్ధమని తెలిపారు.అలాగే అక్రమ సంబంధాలు పెట్టుకోవడం, ముఖ పరిచయం లేని వ్యక్తులతో వెళ్లడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలని పేర్కొన్నారు.ఈ విధమైన తప్పులు చేస్తే ఇరు కుటుంబాలపై లక్ష రూపాయలకు మించి జరిమానా విధించడంతో పాటు, రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని వివరించారు. అయితే ఈ చట్టం ప్రకారం మహిళలకు జైలు శిక్ష ఉండదని, పురుషులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. బాల్య వివాహానికి గురైన బాలికలను బాలికల సదనాల్లో (హాస్టళ్లలో) ఉంచుతారని వివరించారు.బాల్య వివాహాల వల్ల బాలిక, బాలుడు చదువు, ఆర్థిక సహాయం, శారీరక అభివృద్ధి, కుటుంబ సంబంధాలు తదితర అంశాలలో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్.ఎం. నూకరత్నం, ఉపాధ్యాయులు సత్య కిరణ్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ వెంకయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు .

# తిరుమల లడ్డులో కొవ్వు ఆయిల్స్ కలిసాయన్న దానిపై ఎటువంటి విచారణ లేకుండా దుష్ప్రచారం సరికాదు. ఎమ్మెల్సీ ఇజ్రాయేల్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 03:**తాడేపల్లిగూడెం మంగళవారం సాయంత్రం ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ విచ్చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తిరుమల తిరుపతి లడ్డూలో కొవ్వు కలిసిందని వ్యాఖ్యలపై సిట్ నియమించిందని గుర్తు చేశారు. లడ్డూలో ఎటువంటి ఆవు, పంది, చేప ఆయిల్ కలవలేదని సిట్ తీర్పునిచ్చిందన్నారు. అప్పట్లో తిరుమల లడ్డులో కొవ్వు ఆయిల్స్ కలిసాయన్న దానిపై ఎటువంటి విచారణ లేకుండా దుష్ప్రచారం చేశారన్నారు. దీంతో దేశంలోని 140 కోట్ల మంది ప్రజల మనోభావాలను దెబ్బతీసారన్నారు. ఇటీవల మాజీ సీఎం జగన్, వై వి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి రూ.250 కోట్లు కాజేసారని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారన్నారు. ఫ్లెక్సీలు తీసేయాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు సూచించారని, లేకుంటే తామే తీసేస్తామని హెచ్చరించారన్నారు. పరీక్షలను తొలగించే క్రమంలో వెళ్తున్న అంబటి రాంబాబుపై కర్రలతో దాడికి ప్రయత్నించడంతో పాటు దుర్భాషలాడారని ఆరోపించారు. ఈ క్రమంలో అంబటి రాంబాబు నోరు జారినట్లు గుర్తు చేశారు. అయితే, తన పొరపాటును రాంబాబు అంగీకరించారన్నారు. చంద్రబాబు , లోకేష్ డైరెక్షన్లో అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేశారన్నారు. పోలీసుల సమక్షంలో జరిగిన ఈ దాడిని చూస్తే రాష్ట్రంలో అసలు పోలీసులు ఉన్నారా ? అనే అనుమానం కలుగుతుందన్నారు. కర్రలు, రాడ్ తీసుకొచ్చిన వారిపై కేసులు లేవని, అంబటి రాంబాబుపై కేసులు పెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అంతటితో ఆగకుండా బీసీ నాయకుడు జోగి రమేష్ ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రశ్నిస్తున్న వారిపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. నాడు వంగవీటి మోహన్ రంగ ను తెలుగుదేశం పార్టీ చంపించిందని ఆరోపించారు. కాపు రిజర్వేషన్ల కోసం పాటుపడిన ముద్రగడ పద్మనాభంను అనేక చిత్రహింసలకు గురి చేసిందన్నారు. వైసీపీని అణగదొక్కాలని చూస్తున్నారని, బంతిని ఎంత గట్టిగా కొడితే అంత ఎత్తు పైకి లేస్తుందనే విషయాన్ని గుర్తు చేశారు. జగన్ పిలుపునిస్తే తాము రోడ్డెక్కే పరిస్థితి ఉందన్నారు. మీరు, మేము రోడ్డెక్కితే రాష్ట్రం అల్లకల్లోలం అవుతుందన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు. కోర్టు సీరియస్ కావడంతో జోగి రమేష్ ఇంటిపై దాడి చేసిన వారిలో కొందరిని అరెస్ట్ చేసి స్టేషన్ బెయిల్ ఇవ్వడం దుర్మార్గం అన్నారు. కూటమి ప్రభుత్వం కాపులపై దాడులు చేస్తుంటే పవన్ కళ్యాణ్ నోరు విప్పడం లేదని విమర్శించారు. ఈ విషయంలో పవన్ కళ్యాణ్, కాపు సోదరులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. లడ్డూ విషయంలో దొరికిపోయి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రోడ్ ప్యాచ్ వర్కులకు బిల్లులు చేసుకుంటున్నారని, ఎక్కడైనా మరమ్మతులు చేసారా ? అని నిలదీసారు. నిరుద్యోగ భృతి ఇచ్చారా అని ప్రశ్నించారు. బీసీలకు 50 ఏళ్ళకే పింఛన్ అందిస్తామని చెప్పారన్నారు. జగన్ ప్రవేశ పెట్టిన రీ–సర్వేను అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి పేరుతో కేంద్రం నుంచి రూ.2.50 లక్షలు కోట్లు అప్పు తీసుకొచ్చారన్నారు. పేదలకు సెంటు భూమి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. వైసీపీ నాయకులు చిటికెన ప్రసాద్, సుచిత్ర రామి రెడ్డి, ఈశ్వరపు దాసి, ఫ్లెక్స్ రాజా, నిడదవోలు భాస్కర్ పాల్గొన్నారు.

# కొవ్వూరు నియోజకవర్గంలో పర్యాటక అభివృద్ధిపై సమగ్ర సమీక్ష





**కొవ్వూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 3:**రాబోయే పుష్కరాలకు తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉండటంతో పర్యాటక అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో ఆర్డీవో రాణి సుస్మిత అధ్యక్షతన పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ పుష్కరాల నిర్వహణకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో జిల్లాలోని సహజ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలను సమగ్రంగా అభివృద్ధి చేసి, పర్యాటక రంగాన్ని ఆదాయ వనరుగా తీర్చిదిద్దే దిశగా, ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. శాసన సభ్యులు సూచించిన మేరకు ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేసే అంశంపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే రాజమండ్రి తరహాలో వచ్చే పుష్కరాల సమయానికి కొవ్వూరు వైపు కూడా ఘాట్లను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించవలసి ఉందని తెలిపారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రతిపాదిత పనులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని పర్యాటక శాఖ అధికారులకు సూచనలు చేశారు. ప్రజలకు, పర్యాటకులకు ఉపయోగపడే విధంగా మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు. విజ్జేశ్వరం నుంచి తాడిపూడి వరకు కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో గోదావరి పరివాహక ప్రాంతం విస్తృతంగా ఉందని, ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా అభివృద్ధి చేయడానికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ పనులకు సంబంధించి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధరేశ్వరి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వారి సహకారంతో అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కుమారదేవం -- ఆరికరేవుల మధ్య గోదావరిలో ఉన్న లంక ప్రాంతంలో కూడా పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ఆర్డీవో స్థాయిలో ప్రాథమిక ప్రతిపాదన సిద్ధం చేశామని, వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి డీపీఆర్ సిఫారసు చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో టూరిజం ఆర్.డి ఎన్.వి.వి.ఎస్.మూర్తి, తూర్పు గోదావరి జిల్లా పర్యాటక అధికారి పి.వెంకటాచలం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి





- బడ్జెట్ లో నిధులు పెంచాలి
- అంగన్వాడీల వేతనాల పెంపు, గ్రాట్యూటీ చట్టం అమలు చేయాలి
- అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ధర్నా

**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 3:** అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కే రాణి, నాగదేవి, వెంకయ్యమ్మ ,శిరీష ,లక్ష్మీదేవి డిమాండ్ చేశారు.
బడ్జెట్ 2026-27లో ఐసీడీఎస్‌కు నిధులు పెంచాలని, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు వేతనాలు పెంచడంతో పాటు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ధర్నా నిర్వహించారు.
అంగన్వాడీ ప్రాజెక్టులో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ధర్నా చేశారు .అనంతరం సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026-27 కేంద్ర బడ్జెట్లో దేశవ్యాప్తంగా 26 లక్షల మంది అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్‌తో పాటు దాదాపు ఒక కోటి మంది స్కీమ్ వర్కర్ల దుస్థితి, హక్కులపై ప్రభుత్వం మౌనం పాటించడం తీవ్ర అన్యాయమన్నారు.ఐసీడీఎస్‌తో పాటు ఇతర స్కీమ్ వర్కర్లకు సంబంధించిన ప్రాథమిక సేవల పథకాలలో మౌలిక వసతులు, సేవల నాణ్యత మెరుగుపర్చేందుకు బడ్జెట్లో ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కేటాయింపుల్లో కూడా గణనీయమైన పెరుగుదల లేదన్నారు.కార్మిక చట్టాల ద్వారా అన్ని కార్మికులకు కనీస వేతనాలు అందిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, అంగన్వాడీ కార్యకర్తలకు నెలకు కేవలం రూ.2700, సహాయకులకు రూ.1350 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2018 నుండి ఆహారం, ఆరోగ్యం, విద్య వంటి ప్రాథమిక సేవలను అందిస్తున్న ఈ గ్రాస్‌రూట్ స్థాయి కార్మికుల వేతనాలు ఇప్పటివరకు పెంచలేదన్నారు.స్కీమ్ కార్మికులకు సామాజిక భద్రత, పెన్షన్ లేవని, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు గ్రాట్యూటీ మంజూరు చేయాలని 2022లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. గ్రాట్యూటీ మంజూరు చేస్తున్నట్లు చెబుతున్నా, అందుకు తగిన బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు.
2026-27 సంవత్సరానికి సక్షమ్ అంగన్వాడీ--పోషణ్ 2.0 పథకానికి రూ.23,100 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. గత సంవత్సరం కేటాయింపు రూ.21,960 కోట్లతో పోలిస్తే రూ.1,140 కోట్ల పెరుగుదల ఏమాత్రం సరిపోదన్నారు. దాదాపు 8 కోట్ల మంది పిల్లలు, 2 కోట్ల మంది గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు అనుబంధ పోషకాహారం అందించే ఈ పథకంలో వ్యయ నిబంధనలను 2017 తర్వాత ఒక్కసారి కూడా సవరించలేదని గుర్తు చేశారు.అంగన్వాడీ పథకం 2025లో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ, ఇప్పటికీ 3.38 లక్షలకు పైగా అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు లేకపోగా, 4.61 లక్షల కేంద్రాలకు మరుగుదొడ్ల సదుపాయం లేదన్నారు. 2022 బడ్జెట్లో ప్రకటించిన సాక్షమ్ అంగన్వాడీల నిర్మాణంలో ఇప్పటివరకు కేవలం సుమారు 60 వేల కేంద్రాలనే అభివృద్ధి చేశారని విమర్శించారు.కేంద్ర బడ్జెట్లో కార్మికుల గురించి, ముఖ్యంగా స్కీమ్ వర్కర్ల పని పరిస్థితులు మెరుగుపడేలా నిధులు పెంచాలని, అంగన్వాడీల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 3, 2026న అఖిల భారత కమిటీ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా రాష్ట్రంలో కూడా ఆందోళనలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు ,హెల్పర్లు పాల్గొన్నారు.

# మూలకు రిక్షాలు..నిధులు చెత్తపాలు





**ఏలూరు ఫిబ్రవరి3 పెన్ పవర్ :** చెత్త సేకరించి,ఎరువుగా మార్చి, పంచాయితీలకు ఆదాయ వనరులను అందించాలన్న లక్ష్యం నెరవేరడం లేదు.వెచ్చించిన నిధులు చెత్తపాలవుతున్నాయి.చెత్త సేకరణకు పంపిణీ చేసిన ఆటోలు,రిక్షాలు,తుప్పు పట్టి నిరుపయోగంగా మూలకు చేరాయి.దెందులూరు మండలంలోని ఆయా గ్రామాల పరిస్దితి.గత వైకాపా పాలనలో చెత్త సంపద కేంద్రాలను నిర్లక్ష్యంగా వదిలివేయడంతో దెందులూరు మండలం మేదినరావుపాలెం పంచాయితీలో చెత్త సేకరణకు వినియోగంచే వాహనాలు పని చేయకుండా ఇలా పడిఉన్నాయి.పస్తుతం ఆయా గ్రామాల్లో సంపద సృష్టి కేంద్రాలపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించినా..
గ్రామ పంచాయితీలో కొన్ని వాహనాలు మాత్రం పనికి రాకుడా ఉండటంతో వాటిని గ్రామ సర్పంచ్ గ్రామ ప్రజలు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పంచాయితీ నిధులు వెచ్చించి వాటిని వినియొగంలోకి తెచ్చి గ్రామంలో పారిశుధ్య సమస్యలు పరిష్కరించే వారు.గతంలో ప్రభుత్వం సమకూర్చిన వాహనాలు మాత్రం పంచాయితీ సిబ్బంది వినియోగంచకుండా పండల పరిషత్ స్కూల్‌లోను,
సంపదకేంద్రంలోను మూలన పడేశారు.అయినా అధికారులు చర్యలు తీసుకోలేదు.చెత్త ద్వారా సంపద సృష్టించి వచ్చిన ఆదాయంతో గ్రామంల మౌలిక సదుపాయాల వినియోగించుకునే లక్ష్యం నెరవేరడానికి ఆటంకంగా మారాయి.సంబందిత అధికారులు నిర్ణయం తీసుకుని వాటిని వాటిని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# నేడు నెయ్యి కల్తీ అంశంపై, సిట్ (సీట్) చార్జ్‌షీట్‌కు విరుద్ధంగా నిరసనలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 03:**నెయ్యి కల్తీ అంశంపై, సిట్ (సీట్) చార్జ్‌షీట్‌కు విరుద్ధంగా, శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి , శ్రీ వై.వి. సుబ్బా రెడ్డి మరియు శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలతో తప్పుడు, అపవాదులు కలిగిన పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజల్లో శాంతిభద్రతలకు భంగం కలిగే విధంగా వాటిని సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రేపు అనగా 04.02.2026 బుధవారం ఉదయం 10.30ని.లకు తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసెదరు. కావున వైసీపీ నేతలు నాయకులు కార్యకర్తలు హాజరుకాగలరని కోరుతున్నా అని తెలిపారు.

## వరల్డ్ కప్‌లో టీమిండియా ఇప్పటికంటే అప్పుడే 10 శాతం బెటర్‌గా ఉంది: అనీల్ కుంబ్లే



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ కు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే మిగిలింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం జట్టు అత్యంత పటిష్టంగా ఉండడంతో పాటు గత రెండేళ్లలో తిరుగులేని విజయాలు సాధిస్తూ ముందుకు వెళ్తుంది. సొంతగడ్డపై ఆడుతుండడంతో ఇండియాపై అంచనాలు పెరిగిపోయాయి. 2024లో టీ20 వరల్డ్ కప్ గెలుచుకున్న తర్వాత భారత జట్టు ఒక్క సిరీస్ కూడా ఓడిపోలేదు. ప్రత్యర్థి ఎవరైనా.. వేదిక ఏదైనా..వరుసగా సిరీస్ విజయాలు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలోని భారత జట్టు సొంతగడ్డపై టైటిల్ నిలబెట్టుకుంటుందని ఎక్స్ పర్ట్స్ అంచనా వేస్తున్నారు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషాన్ విధ్వంసానికి మారు పేరులా మారారు. సూర్య తన టాప్ ఫామ్ అందుకోవడం టీమిండియాకు కొండంత బలం. మిడిల్ ఆర్డర్ లో దుమ్ములేపడానికి ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, రింకూ సింగ్ సిద్ధంగా ఉన్నారు. బౌలింగ్ లో కూడా డీసెంట్ గా కనిపిస్తుంది.

ాశ్రీంశీ =ఘ్రు : ఆ ఇద్దరు బౌలర్లను ఎదర్కోవడం కష్టంగా అనిపించేది వరల్డ్ బెస్ట్ టీ20 బౌలర్స్ జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ లతో పాటు స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ రూపంలో జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. అయితే టీమిండియా దిగ్గజ క్రికెటర్ అనీల్ కుంబ్లే మాత్రం 2024లో వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టు బెటర్ గా ఉందని సూచించాడు. కుంబ్లే మాట్లాడుతూ " అనుభవం గురించి మాట్లాడితే ఇండియా ఇద్దరు దిగ్గజాలు విరాట్, రోహిత్‌లను మిస్ అవుతున్నారు. బ్యాలన్స్ గురించి మాట్లాడితే ఇప్పటి జట్టు కూడా బాగుంది. ఎందుకంటే బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉన్నాయి. బ్యాటింగ్ డెప్త్ కూడా ఎక్కువగా ఉంది. అయితే ఇప్పటి జట్టు సవాలుతో కూడుకున్నది. పరిస్థితుల పరంగా 2024 చాలా భిన్నంగా ఉంది. నేను బహుశా 2024 జట్టును ఈ జట్టు కంటే 10 శాతం బెటర్ గా ఉందని భావిస్తున్నాను". అని కుంబ్లే చెప్పుకొచ్చాడు.

# కిషాన్‌కు నో ఛాన్స్.. వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ 11 ప్రకటించిన చాహల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ 2026 టీ20 వరల్డ్ కప్ కు నాలుగు రోజుల సమయం మాత్రమే ఉంది. ప్రస్తుతం అన్ని జట్లు వార్మప్ మ్యాచ్ లతో బిజీగా ఉన్నాయి. 2026 ఫిబ్రవరి 7న పాకిస్తాన్– నెదర్లాండ్ మధ్య జరగబోయే తొలి మ్యాచ్ తో ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. నెల రోజుల పాటు జరగనున్న ఈ టోర్నీ మార్చి 8న ముగుస్తుంది. షెడ్యూల్ ప్రకారం తొలి రోజే ఇండియా మ్యాచ్ ఆడనుంది. శనివారం (ఫిబ్రవరి 7) సాయంత్రం 7 గంటలకు యూఎస్ఏ తో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో టీమిండియా ప్లేయింగ్ 11 పై ఆసక్తి నెలకొంది. న్యూజిలాండ్ సిరీస్ తర్వాత ఎలాంటి జట్టుతో బరిలోకి దిగాలో టీమిండియా లెగ్ స్పిన్నర్ చాహల్ తన ప్లేయింగ్ 11 చెప్పుకొచ్చాడు. అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ఓపెనింగ్ చేయాలని చాహల్ సూచించాడు. బ్యాకప్ వికెట్ కీపర్ ఇషాన్ కిషాన్ కు తన జట్టులో స్థానం ఇవ్వలేదు. కిషాన్ ఇటీవలే న్యూజిలాండ్ తో జరిగిన 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ అసాధారణంగా రాణించాడు. ఒక సెంచరీతో పాటు ఒక హాఫ్ సెంచరీ చేసి 200 పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసి సత్తా చాటాడు. అయినా చాహల్ కిషాన్ ను పక్కన పెట్టడం ఆశ్చర్యానికి గురి చేసింది. గాయం నుంచి కోలుకున్న తిలక్ వర్మ మూడో స్థానంలో ఎంపిక చేశాడు. నాలుగో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ను ఎంచుకున్నాడు.ఐదో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య.. శివమ్ దూబే ఆరో స్థానంలో.. రింకూ సింగ్ ఏడో స్థానంలో.. అక్షర్ పటేల్ ను 8 వ స్థానాలకు ఎంపిక చేశాడు. ఫాస్ట్ బౌలర్లుగా జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ లకు తన ప్లేయింగ్ 11 లో చోటు కల్పించాడు. ఏకైక స్పిన్నర్ గా వరుణ్ చక్రవర్తిని తన తుది జట్టులో ఛాన్స్ ఇచ్చాడు. కుల్దీప్
యాదవ్ లాంటి నాణ్యమైన స్పిన్నర్ ఉన్నప్పటికీ చాహల్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ కు అవకాశం ఇచ్చాడు. ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రానాకు తన ప్లేయింగ్ 11నుంచి పక్కన పెట్టాడు. ఓవరాల్ గా చాహల్ ప్రకటించిన ప్లేయింగ్ 11 నుంచి ఇషాన్ కిషాన్, హర్షిత్ రానా, ఇషాన్ కిషాన్ ను బెంచ్ కు పరిమితం చేశాడు.

**వరల్డ్ కప్ తొలి మ్యాచ్ కు చాహల్ టీమిండియా ప్లేయింగ్:**

అభిషేక్ శర్మ, సంజు సామ్సన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, శివం దుబే, రింకు సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్

## వరల్డ్ కప్ నుంచి ఔట్.. కమ్మిన్స్ ఐపీఎల్ ఆడతాడా..? సన్ రైజర్స్ కెప్టెన్ సమాధానమిదే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఫాస్ట్ బౌలర్ పాట్ కమ్మిన్స్ త్వరలో జరగబోయే 2026 టీ20 వరల్డ్ కప్ కు దూరమయ్యాడు. వెన్ను గాయం కారణంగా ఈ మెగా టోర్నీ నుంచి కమ్మిన్స్ వైదొలిగినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. అతడి స్థానంలో బెన్ డ్వార్షుయిస్‌ను జట్టులోకి తీసుకున్నట్లు తెలిపింది. వరల్డ్ కప్ ముందు జరిగిన యాషెస్ సిరీస్ లోనూ కమ్మిన్స్ కేవలం ఒక టెస్ట్ మ్యాచ్ మాత్రమే ఆడగలిగాడు. 2025 జూన్ నెలలో వెస్టిండీస్ తో టెస్ట్ సిరీస్ లో గాయపడిన కమ్మిన్స్.. నాలుగు నెలలు క్రికెట్ కు దూరమయ్యాడు. ఓవరాల్ గా కమ్మిన్స్ చివరి 7 నెలల్లో ఒక్క యాషెస్ టెస్ట్ మాత్రమే ఆడాడు. ప్రస్తుతం వరల్డ్ కప్ నుంచి దూరమైన కమ్మిన్స్ గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఇదిలా ఉంటే ఇప్పుడు కమ్మిన్స్ గాయం సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ ను టెన్షన్ కు గురి చేస్తుంది. టీ20 వరల్డ్ కప్ ముగిసిన తర్వాత మరో రెండు వారాల్లో ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ఈ లోపు వెన్ను గాయం నుంచి కోలుకొని కమ్మిన్స్ ఐపీఎల్ ఆడతాడా అంటే చెప్పలేని పరిస్థితి. వరల్డ్ కప్ కు దూరమైన కమ్మిన్స్.. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూ లో తాను ఐపీఎల్ లో పాల్గొంటాడో లేదో ఒక క్లారిటీ ఇచ్చాడు. మార్చి 26న ప్రారంభమయ్యే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్‌కు తాను ఫిట్‌గా ఉంటానని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

కమ్మిన్స్ మాట్లాడుతూ.. " నేను ఐపీఎల్ ఆడేది లేనిదీ నా వెన్ను గాయంపై ఆధారపడి ఉంటుంది. కొన్ని వారాల్లో నాకు మళ్ళీ స్కాన్ జరుగుతుంది. స్కానింగ్ లో నాకు ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాను. టీ20 వరల్డ్ కప్ లో ఆడలేకపోవడం నిజంగా నా దురదృష్టకరం. నాకు చాలా చిన్న దెబ్బ తగిలింది. కొన్ని వారాల పటు రెస్ట్ తీసుకుంటే సరిపోతుంది. అడిలైడ్ టెస్ట్ మ్యాచ్ తర్వాత నేను గాయం నుంచి కోలుకోవడానికి నాలుగు నుండి ఎనిమిది వారాల మధ్య సమయం పడుతుందని భావించాను. కానీ ఫాలో–అప్ స్కాన్ చేయించుకున్న తర్వాత నాకు మరో రెండు వారాలు అవసరమైంది". అని కమ్మిన్స్ అన్నాడు.

# ధనుష్ పక్కన మరోసారి చాన్స్ కొట్టేసిన సాయి పల్లవి





స్టార్ హీరో ధనుష్ కథానాయకుడిగా, దర్శకుడు రాజ్‌కుమార్ పెరియస్వామి రూపొందిస్తున్న భారీ చిత్రంలో ప్రముఖ నటి సాయి పల్లవి హీరోయిన్‌గా ఎంపికైంది. సోమవారం చిత్ర నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. గతంలో బాలాజీ మోహన్ దర్శకత్వంలో వచ్చిన 'మారి 2'లో ధనుష్, సాయి పల్లవి జోడీకి మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు మళ్లీ ఈ హిట్ కాంబో రిపీట్ కానుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిలింస్, ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న సంస్థల్లో ఒకటి. తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా సాయి పల్లవికి స్వాగతం పలుకుతూ, "ఆమె అందం, శక్తి రెండింటి కలబోత. అందరి ఫేవరెట్ సాయి పల్లవికి ఙ55 టీంలోకి స్వాగతం. హిట్ కాంబో మళ్లీ వెండితెరపైకి వస్తోంది" అని పోస్ట్ చేసింది.

గతంలో ధనుష్, సాయి పల్లవి కలిసి బాలాజీ మోహన్ దర్శకత్వంలో వచ్చిన 'మారి 2' చిత్రంలో నటించారు. ఈ సినిమాలో వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ, ముఖ్యంగా 'రౌడీ బేబీ' పాట ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ఈ హిట్ జోడీ మళ్లీ తెరపై సందడి చేయనుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి.ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో ఇప్పటికే మరో కథానాయికగా యువతరం క్రేజీ హీరోయిన్ శ్రీలీలను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. జనవరి 30న ఆమెను టీంలోకి ఆహ్వానిస్తూ మేకర్స్ ప్రకటన విడుదల చేశారు. దీంతో ఇద్దరు ప్రముఖ హీరోయిన్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. వీరితో పాటు యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్‌ను ఈ చిత్రానికి సంగీత దర్శకుడి వ్యవహరిస్తున్నాడు. దీనిపై సాయి అభ్యంకర్ స్పందిస్తూ, ధనుష్‌తో పనిచేయడం ఒక కల అని, ఇది చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్ అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ చిత్రాన్ని ఒక భారీ దృశ్యకావ్యంగా (మాగ్నమ్ ఓపస్) నిర్మిస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు. వండర్‌బార్ ఫిలింస్‌తో పాటు ఆర్ టేక్ స్టూడియోస్ కూడా ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామిగా చేరినట్లు ఇటీవలే ప్రకటించారు. భారీ తారాగణం, ప్రముఖ నిర్మాణ సంస్థలు, ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులతో 'ఙ55' చిత్రంపై కోలీవుడ్‌లో తీవ్రమైన ఆసక్తి నెలకొంది.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At FLAT NO. 31, RAJEEV NAGAR, VISAKHA A COLONY, NEAR JAMATHOTA, KILLIPALEM PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. "PEN POWER" vide PRGI Registration No. "APTEL/25/A4918" Editor: GANTYADA APPARAO. e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. Editor GANTYADA APPARAO.e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965